


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

పార్టీకి రాజీనామా చేసిన బీఆర్ఎస్ నేత..



శుక్రవారం 9 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 324 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# కేసీఆర్.. ఎక్స్‌పైర్డ్ మెడిసిన్

**తెలంగాణ పట్ల ఆయనకు కమిట్‌మెంట్ లేదు.. మొహం చెల్లకనే అసెంబ్లీకి దూరం**
**పదవి పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.. ప్రజలు బీఆర్‌ఎసను పట్టించుకోవట్లేదు**
**కాళేశ్వరంలో అవినీతి తేలడంతో తెరపైకి కేఆర్ఎంబీ.. ప్రాజెక్టులు అప్పగించిందే కేసీఆర్**
**సాగర్‌పైకి జగన్ పోలీసులను పంపితే ఏం చేశారు?.. ఇది తెలిసే ప్రజలు తిరస్కరించారు**
**మరింత పకడ్బందీగా టీఎసపీఎస్సీ నోటిఫికేషన్లు.. 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం**
**పాత గ్రూప్-1 రద్దు చేసి మళ్లీ నోటిఫికేషన్.. ప్రస్తుత అసెంబ్లీలోనే కులగణనపై తీర్మానం**
**అసెంబ్లీలోని చాంబర్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):**
కేసీఆర్ ఎక్స్‌పైర్డ్ మెడిసిన్ లాంటి వారని, అధికారం పోవడాన్ని ఆయన ఇంకా జీర్ణించుకోలేక పోతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ పట్ల ఆయనకు కమిట్‌మెంట్ లేదని విమర్శించారు. ఉంటే.. ఉభయసభలను ఉద్దేశించి చేసిన గవర్నర్ ప్రసంగానికి, శాసనసభ బీఏసీ సమావేశానికి కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. శాసనసభకు కేసీఆర్ బరాబర్ రావాలని, ప్రతిపక్ష నేతగా ఆయన బాధ్యత నిర్వర్తించాలనే తాను కోరుకుంటానన్నారు. కానీ ఆయనకే మొహం లేక రావట్లేదన్నారు. ప్రజలు కూడా కేసీఆర్, బీఆర్ఎస్ గురించి పట్టించుకోవడం, ఆలోచించడం మానేశారన్నారు. అసెంబ్లీలోని తన చాంబర్‌లో గురువారం మీడియా ప్రతినిధులతో సీఎం రేవంత్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. కాళేశ్వరం నిర్మాణంలో అవినీతిపై నిబంధనల ప్రకారమే ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. ప్రాజెక్టుపై విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేమని, రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించుకోవాలని హైకోర్టు సూచించినట్లు వెల్లడించారు. దీనిపై మంత్రివర్గంలో గానీ, అసెంబ్లీలో గానీ చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మిషన్ భగీరథపైనా విచారణకు ఆదేశించామన్నారు. కాళేశ్వరం అవినీతిని పక్కదారి పట్టించేందుకు కేఆర్ఎంబీ అంశాన్ని కేసీఆర్ తెరపైకి తెచ్చారని ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని విమర్శించారు. ఏపీ మంత్రి రోజా పెట్టిన చేపల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానంటూ కేసీఆర్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. బేసిన్లు లేవు.. బేషజాలూ లేవు.. అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలే తెలంగాణ పట్ల ఆయనకున్న కమింట్‌మెంట్‌ను తెలియజేస్తోందన్నారు. కేసీఆర్ కమిట్‌మెంట్‌పై ఆయన మేనల్లుడు హరీశ్‌కూ అనుమానం ఉందన్నారు. కృష్ణా జలాల విషయంలో ఆయన చిత్తుశుద్ధిని చూసే.. ఆయకట్టు

# ఆ రోజులు అంతమయ్యాయి!

**కాళోజీ కవితతో బీఆర్ఎస్ సర్కారును దునుమాడిన రాష్ట్ర గవర్నర్ తమిళిసై**
**బడ్జెట్ సమావేశాల తొలి రోజు శాసనసభలో ప్రసంగం**
**అధికారమున్నదని హద్దు పద్దు లేక అన్యాయ**
**మార్గాలనార్జింపబూనిన రోజులంతమైనాయంటూ ప్రారంభం**
**వ్యవస్థలకు విలువలు.. సంస్థలకు స్వేచ్ఛ.. ప్రజా పాలన**
**నిర్దిష్ట గడువులోనే ఆరు గ్యారెంటీలు.. త్వరలోనే మరో రెండు**
**ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలు, సేవా రంగాలకు నూతన విధానం**
**సమగ్ర ఇంధన, పర్యాటక పాలసీల రూపకల్పన**
**జనావాసాలకు దూరంగా 10 నుంచి 12 ఫార్మా విలేజ్ క్లస్టర్లు**
**కొత్త శిఖరాలకు తెలంగాణ.. మాటల్లో కాదు చేతల్లో చూపిస్తాం**
**మన్మోహన్, సోనియాకు రాష్ట్రం రుణపడి ఉంటుంది: తమిళిసై**



## 10న బడ్జెట్ , 13 వరకు అసెంబ్లీ సమావేశాలు



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు 2024 ఫిబ్రవరి 13 వరకు నిర్ణయించాలని బీఏసీ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది. నేడు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించగా..రేపు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇవే తొలిసారి బడ్జెట్ సమావేశాలు కాగా పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్ష స్థానంలో ఉండి తొలిసారి బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటోంది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి దూరంగా ఉన్న కేసీఆర్ ఫిబ్రవరి 10వ తేదీన అసెంబ్లీకి రానున్నారు.

## సీఎం రేవంత్ కీలక నిర్ణయం..

### ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):**

సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఇసుక అమ్మకాలకు కొత్తపాలసీ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తమిళనాడు, కర్ణాటక, ఏపీ తదితర రాష్ట్రాల విధానాలపై అధ్యయనం చేయాలని సూచించారు.ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చటంతో పాటుగా ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే విధివిధానాలు ఉండేలా కొత్త పాలసీ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.గురువారం సచివాలయంలో గనులు, భూగర్భ ఖనిజ వనరుల శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమల్లో ఉన్న ఇసుక పాలసీ అవినీతి దందాగా మారిందని సీఎం అభిప్రాయపడ్డారు. నిబంధనలు ఉల్లంఘించి జరుగుతున్న ఇసుక క్వారీయింగ్, అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని హెచ్చరించారు.

## కవితకు పూలే విగ్రహం ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..!

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పై మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు విమర్శలు గుప్పించారు. కవితకు పూలే ఇప్పుడు గుర్తుకు వచ్చాడా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులకు అధికారంలో ఉన్నప్పుడు బడుగులు, బలహీనులు, దళితులు గుర్తుకు రాలేదని విమర్శించారు.శంకరమ్మకు రాజ్యసభ సీటు ఇవ్వమని కేసీఆర్ ను అడగండని కవితకు సూచించారు. శంకరమ్మకు రాజ్యసభ సీటు ఇచ్చి మీ పాపాలు కడుక్కోండన్నారు. మీ నాన్న ఆరోగ్యం ఎలాగూ బాగోలేదు కదా.. కాబట్టి ఫ్లోర్ లీడర్ గా సీనియర్ అయిన, దళితుడు అయిన కడియం కు ఇవ్వండని రఘునందన్ రావు అన్నారు.



## సైనికుల స్థానంలో సాంకేతిక నిపుణులు

**మాల్దీవుల్లో సిబ్బంది మార్పుపై కేంద్రం ప్రకటన**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: మాల్దీవుల్లో భారత సైనికుల స్థానంలో సమర్థులైన సాంకేతిక సి బ్బందిని ఉంచుతామని భారత్ వెల్లడించింది. మాల్దీవులతో రెండో ఉన్నత స్థాయి సమావేశం జరిగిన కొన్ని రోజుల తర్వాత గురువారం ఈ విషయాన్ని తెలిపింది. అయితే సాంకేతిక సి బ్బంది ఏ బాధ్యతలు నిర్వహిస్తారు తదితర వి వరాలు వెల్లడించడానికి నిరాకరించింది. వాస్తవానికి మాల్దీవులకు భారత బడ్జెట్లో నిధులు పెరిగాయని.. అయితే వాటిని సవరించాల్సి ఉందని.. ఆ తర్వాతే స్పష్టమైన సంఖ్య తెలియజేస్తామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు.



## కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటా



న్యూఢిల్లీ : పార్లమెంట్ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పలు ఘటనల్లో భాగస్వామ్యం కావడం తన అదృష్టమని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఇలాంటి అదృష్టం కల్పించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. త్వరలోనే రాజ్యసభ పదవీ కాలం పూర్తయ్యే సభ్యులకు గురువారం సభ వీడ్కోలు పలికింది. రిటైర్ అయ్యే సభ్యులందరికీ.. చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మాట్లాడే అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. 20 నెలల తన పదవీకాలంలో అటు పాత పార్లమెంట్.. ఇటు కొత్త పార్లమెంట్ భవనాల్లో కూర్చునే అవకాశం దొరకడం ఆనందంగా ఉందన్నారు. అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న%ో% మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఇక్కడే ఇదే సభలో తమ పార్టీ తరఫున మాట్లాడే అవకాశం రావడం చారిత్రక సంఘటనగా భావిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సమ్మక్క- సారలమ్మ గిరిజన యూనివర్సిటీ తాను ఎంపీగా ఉన్నప్పుడు మంజూరు కావడంమరిచిపోలేనిదన్నారు. కేంద్రం నుంచి నిధుల మంజూరులో రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విజ్ఞప్తి చేశారు.

## 40 డిగ్రీలకు చేరువలో పగటి ఉష్ణోగ్రతలు..!

### రాబోయే 4 రోజుల్లో తీవ్రమైన వేడి..!!

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):**

తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో రాష్ట్ర ప్రజానీకం ఎండలకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇంకా ఎండాకాలం ప్రారంభం కాకముందే ఇవేం ఎండలు అని అంటున్నారు.రాబోయే 4 రోజులు తీవ్రమైన వేడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని, ఆ తర్వాత 5 నుంచి 6 రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉదయం, రాత్రి వేళల్లో చల్లటి వాతావరణం ఉంటుందని పేర్కొంది. ఫిబ్రవరి 16 తర్వాత క్రమేణ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ఫిబ్రవరి 10, 11 తేదీల్లో ఆదిలాబాద్,

మిగతా 2లో..



# ఆ రోజులు అంతమయ్యాయి!

హైదరాబాద్, ఫిబ్రవరి 8

..ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు కవిత ఇది! అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ తమిళిసై ఈ కవితతోనే ప్రసంగాన్ని ప్రారంభించారు. తద్వారా, గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దునుమాడారు. మార్పు, ధర్మబద్ధమైన ప్రగతి ఉమ్మడి ఆకాంక్షగా ఇటీవలి ఎన్నికలు నిలిచాయన్నారు. తమ ఆకాంక్షలు ప్రతిబింబించేలా నిజమైన స్వాతంత్ర్య, ప్రజాస్వామ్య పరిపాలనను రాష్ట్ర ప్రజలు కోరుకున్నారని, అందుకే, వారి విజ్ఞతను అభినందిస్తున్నానని అన్నారు. ఎన్నికల్లో వారి తీర్పు పౌర హక్కులకు, ప్రజాస్వామిక పాలనకు నిదర్శనమన్నారు. బడ్జెట్ సమావేశాల తొలిరోజు శాసనసభ, శాసన మండలి సభ్యులను ఉద్దేశించి గురువారం అసెంబ్లీలో ఆమె ప్రసంగించారు. "రాష్ట్ర ప్రజలు మాపై ఉంచిన నమ్మకానికి, విశ్వాసానికి కృతజ్ఞతతో ఉన్నాను. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రజా భవన్ ఎల్లవేళలా తెరిచే ఉంటుంది. తెలంగాణలో ఇప్పుడు ప్రజల కోసం ప్రజల ద్వారా ప్రజా పాలన జరుగుతోంది" అని గవర్నర్ వ్యాఖ్యానించారు.

నిజమైన ప్రజాస్వామ్య నిబద్ధతతో ప్రజలకు సేవకులుగా ఉంటామని పునరుద్ఘాటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నానన్నారు. ప్రజా పాలన ఉట్టిపడేలా ప్రభుత్వం ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజలు తమ ఇబ్బందులను చెప్పుకోవడానికి సరైన వేదిక అని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఆరు గ్యారెంటీలను నిర్దిష్ట గడువులోగానే తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీల్లో రెంటింటిని ఇప్పటికే అమలు చేశామని, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించామని, ఇప్పటికే 15 కోట్ల మంది ఈ పథకాన్ని ఉపయోగించుకున్నారని తెలిపారు. త్వరలోనే మరో రెండు గ్యారంటీలు అమల్లోకి వస్తాయని, రూ.500కే గ్యాస్ సిలిండర్, అర్హులకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు పథకాలను ప్రారంభిస్తామని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేసిన టీఎస్‌పీఎస్సీ ద్వారా 2 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ధరణి కమిటీ ద్వారా భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత తదితర హామీలనూ నిర్దిష్ట గడువులోగా అమలు చేస్తామని, రైతులు, యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చిన వాగ్దానాలకు కూడా కట్టుబడి ఉన్నామన్నారు. వెనుకబడిన తరగతుల సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ అవకాశాలను అంచనా వేయడానికి అవసరమైన సమాచారాన్ని సేకరించే ఉద్దేశంతో కులగణనను చేపట్టాలని నిర్ణయించిందన్నారు. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వారందరికీ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలియజేస్తోందని అన్నారు. ప్రత్యేకించి అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కృషిని గుర్తు చేసుకుంటున్నామని, రాష్ట్ర ఏర్పాటు వంటి చరిత్రాత్మక ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన సోనియా గాంధీకి తన ప్రభుత్వం రుణపడి ఉంటుందని చెప్పారు.

ప్రజలపై భారం మోపకుండా..

పాలమూరు-రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టుల నుంచి విద్యా రంగం వరకూ తమ భవిష్యత్తు ప్రణాళికలో ఉన్నాయని గవర్నర్ వ్యాఖ్యానించారు. హైదరాబాదుకు గత వైభవాన్ని పునరుద్ధరించాలని, రాష్ట్రమంతటా అభివృద్ధిని వికేంద్రీకరించాలన్న లక్ష్యాలను పెట్టుకున్నామని చెప్పారు. ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకతను పునరుద్ధరించడానికే ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రాన్ని విడుదల చేశామని, ప్రభుత్వ వనరులను గత ప్రభుత్వం ఎంత అసమర్థంగా, నిర్లక్ష్యంగా వినియోగించిందో స్పష్టంగా పేర్కొన్నామని తెలిపారు. గత ప్రభుత్వానికి ధనిక రాష్ట్రాన్ని అప్పగిస్తే.. పదేళ్ల తర్వాత అప్పుల రాష్ట్రాన్ని అప్పగించారని, ప్రజలపై భారం మోపకుండా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడమే తమకు తక్షణ సవాలని చెప్పారు. "గత దశాబ్ద కాలంలో నష్టపోయిన సంస్థలను తిరిగి కోలుకునేలా చేస్తాం. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థ విలువలను పునరుద్ధరిస్తాం. అందుబాటులో ఉంటూ, రాజ్యాంగ సూత్రాలను పాటిస్తాం. టీఎస్‌పీఎస్సీ, ఎస్‌హెచ్‌ఆర్సీ, సమాచార కమిషన్, విశ్వవిద్యాలయాలు వంటి సంస్థలకు స్వేచ్ఛను కల్పిస్తాం" అని వివరించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వాతావరణ మార్పుల నుంచి మార్కెట్ ఒడిదుడుకుల వరకు వారు ఎదుర్కొనే ప్రతి సవాలును గుర్తించి వారి అభివృద్ధికి దోహదపడే పటిష్ఠ విధానాలను అమలు చేస్తామని తెలిపారు. రైతు భరోసా, రుణాల మాఫీ, పంట మార్పిడి, ఉద్యానవన అభివృద్ధి, నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులతో రైతాంగ సాధికారతను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఎంఎస్ఎంఈలకు నూతన విధానం

సామర్థ్య పెంపు, ఆర్థిక సహాయం, మార్కెట్ సౌలభ్యం, పారిశ్రామిక ఖాయిలాల నివారణకు తోడ్పాటునందిస్తూ నూతన ఎంఎస్ఎంఈ విధానాన్ని తీసుకువస్తామని గవర్నర్ తమిళిసై ప్రకటించారు. ఇందుకు ప్రత్యేక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్థికాభివృద్ధికి పరిశ్రమలు, సేవా రంగాలు కీలకమని, ఉత్తమ పద్ధతుల అధ్యయనం ద్వారా ఆ రెండు రంగాలను పరిపుష్టం చేస్తామని, ఇందుకు నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోందని వెల్లడించారు. మౌలిక సదుపాయాల నిర్వహణకు కొత్త వ్యవస్థలను తీసుకురానుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, దివ్యాంగులు, మైనారిటీ వర్గాలు పారిశ్రామికంగా ముందడుగు వేసేలా నిర్దిష్ట చర్యలు చేపడుతుందన్నారు. 1000 నుంచి 3000 ఎకరాల విస్తీర్ణంతో జనావాసాలకు దూరంగా 10 నుంచి 12 ఫార్మా విలేజ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటైన కొన్ని రోజులకే దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ పారిశ్రామిక దిగ్గజాలతో మాట్లాడారని, ఫలితంగా రూ.40 వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి వారు సంసిద్ధత వ్యక్తం చేశారని వివరించారు. కృత్రిమ మేధ (ఏఐ) కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలంటూ కంపెనీలను ఆహ్వానించామని, తద్వారా దేశంలోనే హైదరాబాదును కృత్రిమ మేధకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, 50-100 ఎకరాల్లో 'ఏఐ సిటీ'ని ఏర్పాటు చేస్తామని వివరించారు. 'ఇండస్ట్రీ 4.0' అవసరాలను తీర్చడానికి రూ.2000 కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఐటీఐలన్నింటినీ ఆధునిక టెక్నాలజీ సెంటర్లుగా మార్చబోతున్నామన్నారు. సౌర, పవన, హైబ్రిడ్ (సౌర, పవన)తోపాటు పంప్డ్/బ్యాటరీ ఇంధనం వంటి అన్ని రకాల హరిత ఇంధనాలను ప్రోత్సహించడానికి సమగ్ర 'ఇంధన పాలసీ'ని రూపొందిస్తున్నామన్నారు. సమగ్ర పర్యాటక విధానంతో ప్రభుత్వం ముందుకు వస్తుందని తెలిపారు. బడ్జెట్ ప్రక్రియ మొక్కుబడి తంతు కాదని, ఖర్చు చేసే ప్రతి రూపాయీ తెలంగాణ సంక్షేమం, పురోగతికి దోహదపడేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. "చివరిగా.. మాటల కంటే చేతలు ముఖ్యం. ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుతాయి. సంస్కరణలను అమలు చేస్తాం. అభివృద్ధి, సంపద సృష్టిలో తెలంగాణ నూతన శిఖరాలకు చేరుతుంది. ఉజ్వల తెలంగాణ సాధన దిశగా ప్రయాణాన్ని కొనసాగిద్దాం" అంటూ గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## పార్టీకి రాజీనామా చేసిన బీఆర్ఎస్ నేత..

**వరంగల్, ఫిబ్రవరి 8:**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఇటీవల తాటికొండ రాజయ్య రాజీనామా చేయగా.. తాజాగా మరో యువనేత పార్టీకి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ సోదరుడు ప్రణయ్ భాస్కర్ కుమారుడు అభినవ్ భాస్కర్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆయన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 60వ డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్నారు. త్వరలో బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటన చేశారు. తనకు విలువ లేనిచోట ఉండలేక రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. కాగా గురువారం అభినవ్ భాస్కర్ బీజేపీలో చేరుతున్నట్లు సమాచారం.

## 40 డిగ్రీలకు చేరువలో పగటి ఉష్ణోగ్రతలు..!

ఆసిఫాబాద్ వంటి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చెదురుమదురు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.గ్రేటర్ హైదరాబాద్‌లోనూ ఎండలు మండి పోతున్నాయి. ఫిబ్రవరి మొదటి వారంలో నమోదైన పగటి ఉష్ణోగ్రతలతో నగర వాసులు ఆందోళన చెందుతున్నారు. గత మూడు రోజుల్లో భారీగా పెరిగిన పగటి ఉష్ణోగ్రతలతో గ్రేటర్ హైదరాబాద్ వాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గురువారం జూబ్లీహిల్స్‌లో 38.4 డిగ్రీలు, సరూర్‌నగర్, చందానగర్‌లో 38.3 డిగ్రీలు, బేగంపేటలో 37.6 డిగ్రీలు, ఉప్పల్‌లో 37.3 డిగ్రీలు, శేరిలింగంపల్లిలో 37.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇప్పుడే ఎండలు ఈ స్థాయిలో ఉంటే.. ఏప్రిల్, మే నెలల్లో ఏ రేంజ్‌లో ఉంటాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సీనియారిటీలో ఆంధ్ర అధికారులొచ్చారు

### ఇందులో తప్పేముంది? హర్షించండి
### నాడు రేవంత్ వాదించింది కరెక్టే..!
### మంత్రి కొండా సురేఖ వితండ వాదన



**హైదరాబాద్, ఫిబ్రవరి 8 :**

సీనియారిటీ ప్రకారం కొందరు ఆంధ్రా అధికారులకు కొన్ని పదవులు ఇచ్చామని, నాడు ఆంధ్ర అధికారులు వద్దని మేము తిట్టినా.. నేడు పదవులు ఇచ్చాం కాబట్టి హర్షించాలని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశం అనంతరం మీడియా పాయింట్ వద్దకు వచ్చిన మంత్రిని.. 'నాడు ఆంధ్రా అధికారుల పెత్తనం వద్దని డిమాండ్ చేసిన మీరు.. ఇప్పుడెలా ఆంధ్రా అధికారులకు పదవులు కట్టబెట్టారు?' అని ప్రశ్నించగా.. తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆంధ్రా అధికారులకు పదవులు దక్కడంపై రాజకీయం చేయడం సరైంది కాదని అన్నారు. ఎక్కడైనా సీనియారిటీని బట్టి అధికారులకు ఆయా పదవులు దక్కుతాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆంధ్రా అధికారులను అందలం ఎక్కించారని మరోసారు వితండ వాదం చేశారు.

బీఆర్ఎస్ హయాంలో ఉన్న ఆంధ్రా అధికారులను రేవంత్‌రెడ్డి తిట్టడం సబబేనని చెప్పారు. ఇప్పుడు ఆయనొక ముఖ్యమంత్రిగా సీనియారిటీ బట్టి ఆంధ్రా అధికారులకు పదవులు ఇచ్చారని, మంచి నిర్ణయాలు తీసుకునేటప్పుడు హర్షించాలని చెప్పారు. నాడు తిట్టినా.. నేడు వారికే పదవులు ఇచ్చారంటే మంచి ఆఫీసర్లు, సిన్సియారిటీ ఉన్నోళ్లని గుర్తించాలని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డిని నియమించడం పట్ల నిరుద్యోగుల్లో అసహనం పెరుగుతుందని ప్రస్తావించగా.. అట్లాంటి భయం అవసరం లేదని చెప్పారు. ఏ ఒక్క నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్యాయం జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టో అమలు చేసే దిశగా వెళ్తుందని, తమ గురించి మాట్లాడే నైతిక హక్కు ఎమ్మెల్సీ కవితకు లేదని మండిపడ్డారు.

# కేసీఆర్.. ఎక్స్‌పైర్డ్ మెడిసిన్

ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎసను తిరస్కరించారని, ఆయా జిల్లాల్లో ఆ పార్టీకి ఆ పార్టీకి కేవలం నాలుగు సీట్లే వచ్చాయని గుర్తు చేశారు. ఏపీ సీఎం వైఎస్ జగన్.. నాగార్జున సాగర్‌కు పోలీసులను పంపి ఆక్రమించినప్పుడు కేసీఆర్ ఎక్కడున్నారు? ప్రశ్నించారు.

పకడ్బందీగా టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లు

టీఎసపీఎస్సీ నోటిఫికేషన్ల అంశంలోనూ ప్రొసీజర్ ప్రకారమే ముందుకు వెళుతున్నామని సీఎం రేవంత్ తెలిపారు. నిరుద్యోగులు ఇబ్బందులుపడకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నామన్నారు. ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని పునరుద్ఘాటించారు. గతంలో జరిగిన గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ జారీ చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎసఎల్పీ కార్యాలయం మార్పు అన్నది స్పీకర్ నిర్ణయమని చెప్పారు. బీఏసీ సమావేశానికి బీఆర్ఎస్ తరపున కేసీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్లు మాత్రమే ఇచ్చారని, ఇచ్చిన పేర్లలో హరీశ్‌రావు పేరు ఉంటే ఎందుకు అడ్డుకుంటామని ప్రశ్నించారు. అనుమతించాలా.. లేదా అన్నది స్పీకర్ నిర్ణయమని స్పష్టం చేశారు. రేపు కేటీఆర్‌కు బదులుగా హిమాన్షు వస్తానంటే.. అనుమతించేస్తామా? అని నిలదీశారు. కులగణనపై ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తీర్మానం ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనను కలవడంపై స్పందిస్తూ.. సీఎం తాను ఎవరినైనా కలుస్తానని, అవసరమైతే కేసీఆర్‌నూ కలుస్తానన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందంటూ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై రేవంత్ స్పందిస్తూ.. ఆయన ఒక నాన్ సీరియస్ పొలిటీషియన్, అలాంటి వాళ్ల మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలని సోనియాగాంధీని కలిసి కోరామని తెలిపారు.

ఇసుక అంతా.. అవినీతి దందా

"ఇసుక అక్రమ రవాణాపై ఈనెల 3 నుంచి రవాణా విభాగంతో నిజామాబాద్, వరంగల్ రూట్లలో ఆకస్మిక తనిఖీలు చేయించాను. 83 ఇసుక లారీలను తనిఖీ చేస్తే.. 22 లారీలకు అసలు అనుమతే లేదు. ఒకే పర్మిట్, ఒకటే నెంబర్‌తో నాలుగైదు లారీలు ఇసుక రవాణా చేస్తున్నట్లు తేలింది. ఈ లెక్కన మొత్తం ఇసుకలో 25 శాతానికిపైగా అక్రమంగా తరలిపోతోంది.. అక్రమాలను గుర్తించాల్సిన టీఎసఎండీసీ అధికారులు ఏం చేస్తున్నారు? నిద్రపోతున్నారా?" అని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎసఎడీసీ అధికారులతో గురువారం సచివాలయంలో సమీక్షించారు. ప్రస్తుత ఇసుక విధానం అవినీతి దందాగా మారిందన్నారు. అక్రమాలకు ఆస్కారం లేని విధంగా కొత్త పాలసీని తీసుకురావాలని సూచించారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాను వెంటనే అరికట్టాలని, 48 గంటల్లోగా అధికారులు పద్ధతి మార్చుకోవాలని గడువు విధించారు. రెండురోజుల తర్వాత విజిలెన్స్, ఏసీబీలతో తనిఖీలు చేయించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. టోల్‌గేట్ల వద్ద నమోదైన డేటా ఆధారంగా ఇసు క లారీల తతంగాన్ని బయటకు తీయాలని, బాధ్యులైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టవద్దని స్పష్టం చేశారు. టీఎసఎండీసీ కేంద్రంగా జరుగుతున్న అక్రమాలను అరికట్టి, గనులు, భూగర్భ వనరుల విభాగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని సీఎసను ఆదేశించారు. కాగా, హైదరాబాద్ చుట్టుపక్కల అనుమతి లేకుండా నిర్వహించే స్టోన్ క్రషర్స్‌ను సీజ్ చేయాలని సీఎం ఆదేశించారు. అనుమతులు ఇచ్చేటప్పుడే ఆ భవనాల వివరాలు సదరు విభాగానికి చేరేలా ఇంటిగ్రేటేడ్ ఆన్‌లైన్ విధానం అమలు చేయాలని సూచించారు. గ్రానైట్, ఖనిజాల అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు జియో ట్యాగింగ్, జీపీఆర్ఎసను వినియోగించాలని పేర్కొన్నారు. గ్రానైట్‌తోపాటు ఇతర క్వారీలకు సంబంధించిన పెండింగు కేసుల వివరాలు, పురోగతిపై నివేదిక అందించాలని ఆదేశించారు.

నాయకుల జోక్యం ఉండదు

భూగర్భ, గనుల శాఖలో అవినీతిపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారులు తమ సమస్యలనూ సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. దీనిపై సీఎం స్పందిస్తూ.. "ఇప్పుడు మీపై ఎవరి ఒత్తిడి ఉండదు. అవినీతి, అక్రమాలపై కఠినంగా వ్యవహరించండి.. అక్రమాలను అడ్డుకోకుండా మీ విధుల్లో ఎవరూ జోక్యం చేసుకోరు" అని చెప్పినట్లు తెలిసిం

# అన్నీ అర్ధసత్యాలే

**రుణమాఫీ, పంట బోనస్ నిరుద్యోగ భృతి ప్రస్తావనేది?**
**గ్యాస్, గృహజ్యోతి మినహా మిగిలిన హామీల సంగతేంది?**
**మిగిలింది 40 రోజులే.. ఈలోగా 'కోడ్' వస్తే?**
**గవర్నర్ స్పీచ్‌పై హరీశ్ ఫైర్**
**కానరాని విజన్ డాక్యుమెంట్**
**ప్రతిష్ఠను దిగజార్చేలా ప్రసంగం**
**మహిళలు, రైతులకు తీవ్ర నిరాశ**
**రుణమాఫీ, పంట బోనస్ లేనట్టేనా?**
**మిగిలిన గ్యారెంటీల పరిస్థితేంటి?**
**40 రోజులే.. ఈలోగా 'కోడ్' వస్తే?**
**యాదాద్రి పవర్‌ప్లాంట్ మాట ఏదీ?**
**హామీలు అమలుకాకుంటే పోరే**
**మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 :**

అసెంబ్లీ ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ చేసిన ప్రసంగం అర్ధ సత్యాలతో అత్యంత పేలవంగా ఉన్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ హామీల అమలుపై వేయి కండ్లతో ఎదురుచూస్తున్న ప్రజలు గవర్నర్ ప్రసంగంతో భంగపడ్డారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తయారు చేయించిన గవర్నర్ ప్రసంగంలో విజన్ లోపించిందని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడారు. నెలకు రూ.4 వేల పింఛన్‌పై ప్రకటన కోసం ఎదురుచూసిన వృ ద్ధులు, దివ్యాంగులు, నెల కు రూ.2,500 అమలు ప్రకటనపై ఆశపడ్డ మ హిళలు, రూ.2 లక్షల రైతు రుణమాఫీ, రూ. 500 బోనస్ ప్రకటనపై రైతులు, రూ.4వేల నిరుద్యోగ భృతిపై నిరుద్యోగులు వేయి కండ్లతో ఎదురుచూసి భంగపడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. పల్లెలు, పట్టణ ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై ప్రకటన చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు.

గవర్నర్ ప్రసంగంలో అసత్యాలు

గవర్నర్ ప్రతిష్ఠను దిగజార్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఆమెతో అర్ధ సత్యాలు చదివించిందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల్లో రెండు అమలు చేశామడం దారుణమని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల్లో మొత్తం 13 హామీలు ఉన్నాయని గుర్తుచేశారు. వాటిల్లో ఉచిత బస్ ప్రయాణమే అమలు చేస్తున్నారని చెప్పారు. త్వరలో 200 యూనిట్లకు గృహజ్యోతి, రూ.500కు గ్యాససిలిండర్ పథకం అమలు చేస్తామనే చెప్పారని, ఈ మాత్రానికి ఆరు గ్యారెంటీల్లో రెండు అ మలు చేసినట్టు చెప్పుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలను ఎప్పటికల్లా అమలు చేస్తారో చెప్పకపోవడం దారుణమని అన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు వాయిదా

డిసెంబర్ 9న ప్రమాణం చేస్తామని, అదే రోజు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల వేళ రేవంత్‌రెడ్డి చెప్పిన విషయాన్ని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రమాణస్వీకారాన్ని 7వ తే దీకి ముందుకు జరుపుకొని, ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం వాయిదా వేస్తున్నారని ఎద్దేవా చేశారు. నాడు ప్రమాణస్వీకారాన్ని ముందుకు జరపడంలో ఉన్న ఆతృత, ప్రేమ.. రైతులకు రుణమాఫీ, పంటలకు రూ.500 బో నస్ ధర, ఆసరా పింఛన్లు రూ.4 వేలకు పెంచడంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 60 రోజులు అవుతున్నదని, వారు కోరిన వంద రోజుల గడువుకు ఇంకా 40 రోజులే మిగిలి ఉన్నాయని గుర్తుచేశారు. మరో 15 రోజుల్లో ఎలక్షన్ కోడ్ వచ్చే అవకాశం ఉన్నదని, కోడ్ వస్తే హామీల అమలు ఎలా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం రూ.500 గ్యాస్, 200 యూనిట్ల కరెంటు అమలు చేస్తే, మిగిలిన హామీలు ఈ ఏడాది అమలు చేయనట్టేనా? అని నిలదీశారు.

కాంగ్రెస్‌తో రైతులకు తీవ్ర అన్యాయం

కాంగ్రెస్ వస్తే రైతులకు మేలు చేస్తామన్న నాయకులు వారిపై కనీసం శ్రద్ధ చూపడం లేదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతుభరోసా ఇస్తామని చెప్పి తామిచ్చిన రూ.10 వేలను సైతం ఇవ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. వడ్లు అమ్మొద్దని, అధికారంలో రాగానే ఇస్తామన్న రూ.500 బోనస్ ఏమైందని ప్ర శ్నించారు. రైతులకు తాము 24 గంటల ఉచిత కరెంటు ఇస్తే, ఇప్పుడు 15 గంటలు కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి రూ.40 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని చెప్తున్నారని, ఎవరెవరు ఎంతెంత పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారో శ్వేతపత్రం విడుదల చేసి, ప్రజలకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

విద్యుత్తు ప్లాంట్లపై ప్రస్తావన ఏదీ?

కేసీఆర్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులను 90% పూర్తి చేసిందని హరీశ్‌రావు చెప్పారు. దానిని సకాలంలో పూర్తి చేస్తే 4 వేల మెగావాట్ల విద్యుత్తు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ పవర్‌ప్లాంట్ గురించి కూడా గవర్నర్ ప్రసంగంలో లేదని మండిపడ్డారు. మూసీ నది ప్రక్షాళనకు కేసీఆర్ హయాంలోనే రూ.3,500 కోట్లతో 52 ఎస్టీపీలు ఏర్పాటు చేశామని, వాటి ద్వారానే మురికి నీరు మూసీకి రావడం లేదని వివరించారు. నాటి పనుల ప్రస్తావన గవర్నర్ ప్రసంగంలో లేదని పేర్కొన్నారు. ఉద్యోగులకు 7వ తేదీ దాటినా వేతనాలు రాలేదని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేకపోతే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, చింతా ప్రభాకర్ పాల్గొన్నారు.



## ఏసీబీకి చిక్కిన అర్ఐ



**కొండమల్లేపల్లి ఫిబ్రవరి 8**

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న పల్ల శ్రీనివాస్ రెడ్డిని ఏసీబీ అధికారులు గురువారం 30వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.సంఘటనకు సంబంధించి ఏసీబీ నల్గొండ డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం, కొండమల్లేపల్లి మండలం కేశ్యతండ గ్రామానికి చెందిన బాణావత్ బిచ్చు అనే రైతు గత రెండు నెలలుగా తన పెద్దమ్మ బాణావత్ మంగమ్మ హనుమ చనిపోవడంతో , భూమిని పట్టా చేయాల్సిందిగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని సంప్రదించాడు .దీంతో శ్రీనివాసరెడ్డి 30 వేల రూపాయల లంచం డిమాండ్ చేశాడని తెలిపారు.

ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి 30 వేల రూపాయల లంచం అడగడంతో రైతు ఏసీబి ని ఆశ్రయించాడు. గత వారం రోజులుగా శ్రీనివాసరెడ్డి గత నాలుగు రోజుల నుండి తాసిల్దార్ కార్యాలయానికి రావడం లేదని పేర్కొన్నారు. గురువారం దేవరకొండ లోని డిండి ఎక్స్ రోడ్ వద్ద ,మీనాక్షి సెంటర్లో సదరు రైతు నుండి ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి 30 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా అతని కారులోనే పట్టుకున్నామని డిఎస్పి శ్రీనివాసరావు పేర్కొన్నారు

అక్కడ నుండి తాసిల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి విచారణ మొదలుపెట్టారు. తదుపరి చర్యలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే మమ్మల్ని సంప్రదించాలని కచ్చితంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. 9154388918, 9154388920, 9154388921, నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు .పట్టుబడిన నిందితుడు ఆర్ ఐ పల్ల శ్రీనివాస్ రెడ్డి పై గతంలోనే పలు ఆరోపణలు ఉన్నాయి. బర్త్ సర్టిఫికెట్ ,కళ్యాణ లక్ష్మి, మొదలుకొని కోట్ల విలువ చేసే భూముల వరకు లంచం లేనిదే సంతకాలు చేయడనే ఆరోపణలు గప్పుమంటున్నాయి

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎన్నిక వివాదం

**హైదరాబాద్, ఫిబ్రవరి 8**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎన్నిక వివాదంపై విచారణ మరోసారి వాయిదా పడింది. ఈ పిటిషన్‌పై గురువారం నాడు హైకోర్టులో సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి.. వాదనల అనంతరం తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. అలాగే ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం విధించిన స్టేటస్ కో నేటితో ముగియనుండటంతో దానిని కూడా రేపటి వరకు పొడిగించింది..కాగా, నామినేటేడ్ కోటాలో బీఆర్ఎస్ నేతలు నేతలు కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్‌ల ఎన్నికను గవర్నర్ తమిళి సై నిరాకరించిన విషయం తెలిసిందే. దీంతో వీరు గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. కేబినెట్ ఆమోదించినప్పటికీ తమ నియామకంలో గవర్నర్ తన అధికార పరిధికి మించి వ్యహహరించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమ ఎన్నికపై క్లారిటీ వచ్చే వరకు నామినేటేడ్ కోటా నియామకాలపై స్టే విధించాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎంపికైన కోదండరాం, అమీర్ అలీ ఖాన్ ఎన్నికపై కోర్టు స్టేటస్ కో విధించింది.

# అవిశ్వాసం వీగిపోవడంతో క్యాతనపల్లి కాంగ్రెస్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వివేక్ లకు పాలాభిషేకం

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,ఫిబ్రవరి8, (అక్షరం న్యూస్):**
మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోగల క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జంగం కల,వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి లపై అవిశ్వాస తీర్మానం వీగిపోయి,క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తంకు చేసుకున్నా సంగతి తెలిసిందే.ఆ క్రమంలో చూస్తే..రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఆ నేపథ్యంలోనే చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి చేసిన కృషి ఫలించడంతో సింగరేణి ఉద్యోగాలలో స్థానికులకే 80 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయ%శీ% తీసుకుంది.దాంతో సింగరేణిలో 441 కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేసిన దృష్ట్యా స్థానిక కాంగ్రెస్ ఆఫీసు వద్ద ఆరోజు జరిగిన ప్రోగ్రాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ చిత్రపటాలకు క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.అనంతరం పెద్దఎత్తున టపాసులు కాల్చారు.తదానంతరం క్యాతనపల్లి మున్సిపాలిటీ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ చైర్మన్,వైస్ చైర్మన్లకు పూల మొక్కను ఇచ్చి మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ మున్సిపల్అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,టీపీసీసీ జనరల్ సెక్రెటరీ రఘునాథ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య,జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్,అబ్దుల్ అజీజ్,మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్,నీలం శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు సంఘ బుచ్చయ్య,మేకల శ్రీనివాస్,భూమేష్,మా%శీ%త్ రవి,ఆకుల రాజయ్య,పలిగిరి కనకరాజు,బత్తుల వేణు,నక్క శ్రీనివాస్,మారేపెల్లి రాజయ్య,సురేష్,మైనార్టీ టౌన్



ప్రెసిడెంట్ లాడెన్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సుధాకర్,కనకయ్య,రామ్ సాయి,నవీన్,కనకం వెంకటేశ్వర్లు,కుర్మ సుగుణాకర్,ఆకుల స్వామి,కుర్మ సురేందర్,చంద్రయ్య,శివ,బైరి మల్లేష్ మరియు మహిళా నాయకురాలు పుష్ప,కల్పన,సృజన,కమల,సునీత తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ వాదీ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

**రానున్న రోజుల్లో బడుగు బలహీన వర్గాల రాజ్యం రాబోతుంది**
**నియోజకవర్గం అధ్యక్షులు పడమటింటి భాస్కర్**



**కొడకండ్ల, ఫిబ్రవరి08(అక్షరం న్యూస్):**
కొడకండ్ల మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ నూతన కమిటీని గురువారం రోజున ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి నియోజకవర్గం ఇంచార్జి కృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు ఓటు హక్కు కల్పించింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కరేనని, అంబేద్కర్ ఆలోచనతో పుట్టిన పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని,కుల మత భేదం లేకుండా అటువంటి పార్టీలో చేరి మద్ధతు పలుకుతూ రాబోయే ఎలక్షన్ లో బహుజన సమాజ్ పార్టీ తరుపున నిలబడే వరంగల్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి నియోజకవర్గం అధ్యక్షులు పడమటింటి భాస్కర్ మాట్లాడుతూ ఈ మహనీయుల సిద్ధాంతాలను, వారి ఆలోచలను నెరవేర్చే పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని, రానున్న రోజుల్లో మన బడుగు బలహీన వర్గాల రాజ్యం రాబోతుందని,అది రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తోనే సాధ్యం అని అన్నారు.నూతన అధ్యక్షులు రామన్నగూడెంకు చెందిన వేల్పుగొండ కుమార స్వామి,ఉపాధ్యక్షులు బంగారు మల్లిఖార్జున్,ప్రధాన కార్యదర్శి అందె మధు,కోశాధికారి గుగులోత్ సాయి చరణ్,కార్యదర్శి డౌపాటి సురేష్,ప్రచార కార్యదర్శి ఏడెల్లి శరత్ కుమార్,సోషల్ మీడియా ఇంచార్జ్ మచ్చ యాక చరణ్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జాటోత్ ప్రకాష్,పాలకుర్తి నియోజకవర్గం కోశాధికారి చింత ప్రసాద్,వీరదాస్ నవీన్,తీగల చరణ్,తీగల అఖిల్,తీగల రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ నాయకుల అరెస్ట్



**కొడకండ్ల, ఫిబ్రవరి08(అక్షరం న్యూస్):**
జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ఎస్సై శ్రవణ్ కుమార్ వారి సిబ్బందితో కలిసి ఎల్ హెచ్ పిఎస్ నాయకులను గురువారం రోజున అరెస్టు చేశారు.హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశానికి బయలుదేరుతున్న సందర్భంగా అరెస్టు చేయడం జరిగింది.ఈ అరెస్టులో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీను నాయక్.జనగామ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ వీరేష్ నాయక్.జిల్లా ఉపాధ్యక్షుడు జాటోత్ రాహుల్ నాయక్.జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు నరసింహ నాయక్. పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు జాటోత్ రాము నాయక్.ధరావత్ శ్రీనివాస్ నాయక్ తదితరులను అరెస్ట్ చేశారు.

## గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే సంబురాలు



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 8 అక్షరం న్యూస్**
గాయత్రి జూనియర్ కళాశాలలో ఈరోజు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడుకోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా "గాయత్రి" విద్యాసంస్థల చైర్మన్ శ్రీ అల్లెంకి శ్రీనివాస్ గారు, ప్రిన్సిపల్ సురేష్, వెంకట్ గార్లు జ్యోతి ప్రజ్వలన చేసారు. విద్యార్థులను ఉద్దేశించి గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థి దశలో మీరు మంచి విజయం సాధించినట్లయితే ఉన్నతమైన విద్యకై అర్హత పొంది మంచి ఉద్యోగ స్థాయిలో నిలిచి మీ కళాశాలకు, అధ్యాపకులకు, మరియు మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని చెప్పారు. అంతేకాక మార్చిలో జరిగే ఎగ్జామ్స్ కి అందరూ బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలి అని అన్నారు. తరువాత విద్యార్థిని విద్యార్థులు రంగు రంగుల డ్రెస్సులతో ఆటపాటలతో పలువురిని ఆనంద పరిచేలా సాంస్కృతిక కార్యక్రమాలతో ఒకరికి ఒకరు వీడుకోలు చెప్పుకుంటూ డాన్స్ లతో ఆనందంతో ఉత్సహ పరిచారు. కళాశాలలో నిర్వహించినటువంటి ఆటల పోటీలలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ఇవ్వడం జరింగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ నాయకుడి మృతికి ఘన నివాళి



**సూర్యాపేట/నేరేడుచర్ల/ఫిబ్రవరి 08(అక్షరం న్యూస్ ):-**
నేరేడుచర్ల పట్టణానికి చెందిన రెడ్డిపల్లి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందగా... ఆయన పార్థీవ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం బీసీ సంఘం సూర్యపేట జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... నేరేడుచర్ల పట్టణ%శీ% మండలం లో బీసీ సంఘం నిర్మాణానికి వెంకటయ్య ఎనలేని కృషి చేశాడని, తన కుటుంబం కంటే సంఘం నిర్మాణ బాధ్యతే ముఖ్యంగా భావించి అనేక బీసీ ఉద్యమాలలో పాల్గొన్నారని అలాంటి వ్యక్తి మరణించడం బీసీ ఉద్యమానికి తీరని లోటు అని, బీసీల మధ్య మరింత ఐక్యత సాధించాల్సిన అవసరం ఉన్నదని, కేంద్ర ప్రభుత్వపై ఒత్తిడి పెంచి బీసీ జన గణన సాధించడమే వెంకటయ్యకి ఇచ్చేది నివాళి అని ఆయన అన్నారు కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు రావుల సత్యం, చిలక రాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, చిలక రాజు జానయ్య, రెడ్డిపల్లి బిక్షం రెడ్డిపల్లి నాగరాజు తదితరులు ఉన్నారు.

## అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 8 అక్షరం న్యూస్**
అక్రమంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, పట్టా చేయించుకున్న వ్యక్తి, ఆయన కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళకు చెందిన దాసరి రమేష్, చిలుముల పైడయ్య అధికారులను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన కౌంజు కుమారస్వామి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 805 లో నిబంధనలకు విరుద్ధంగా నకిలీ పత్రాలు సృష్టించి 4-20 ఎకరాల భూమి ఆన్ లైన్ లో నమోదు చేసుకున్నారని ఆరోపించారు. దీనిపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి, ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.


## స్టూడెంట్స్ ఫర్ సేవ బ్లడ్ డొనేట్ చేసిన విద్యార్థులు




**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 08 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నౌ యువర్ బ్లడ్ కార్యక్రమం ద్వారా గాయత్రి డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు రక్త పరీక్షలు చేస్తూ విద్యార్థులకు వాళ్ళ యొక్క రక్తపు గ్రూపును వాళ్ళకి తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా స్టూడెంట్ ఫర్ సేవ జిల్లా కన్వీనర్ సందన వేని ఓమేష్ మాట్లాడుతూ సమాజంలో చాలా మందికి అత్యవసరమైన సందర్భాలలో ఎవరికైనా రక్తదానం చేయాలి అంటే వాళ్ళ యొక్క బ్లడ్ గ్రూప్ తెలియక చాలా వరకు అందరూ రక్తదానం చేయలేక ఆగిపోతున్నరు అని దీని కారణంగా రక్తం అత్యవసరమైన సందర్భంలో రక్తం అందుబాటులో లేనందువలన ప్రాణాలను కోల్పోతున్నారు ఈ కార్యక్రమం వలన ప్రతీ ఒక్కరికి వాళ్ళ యొక్క బ్లడ్ గ్రూపును తెలియజేయడం దీని వలన ఎవ్వరూ కూడా గ్రూప్ తెలియక రక్తదానం చేయకుండా ఉండరని తెలిపారు అత్యవసరమైన సమయాలలో ప్రాణాలను కాపాడుతారు ఈకార్యక్రమంలో స్టూడెంట్స్ ఫర్ సేవ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ సందనవేణి ఓమేష్ రసూరి ప్రవీణ్ బండి రాజశేఖర్ సాయి తేజ అజయ్ అరవింద్ రాకేష్ విష్ణు పాల్గొన్నారు

## ఎడ్యుకేషనల్ జి.ఏం కార్యాలయం నందు కరస్పాండెంట్ నికోలాస్ కి వినతి పత్రం


**అందజేసిన వామపక్ష విద్యార్థి సంఘాలు ఎ ఐ ఎస్ ఎఫ్ ఎస్.ఎఫ్.ఐ పిడిఎస్ యు :**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్ :**
ఇల్లందు స్థానిక సింగరేణి పాఠశాల నందు గత నెల 23న జరిగిన సంఘటన నిమిత్తం ఘటనకు కారణమైన ఉపాధ్యాయుని పై చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం ఎడ్యుకేషనల్ జి యమ్, కార్యాలయం నందు కరస్పాండెంట్ నికోలాస్ ని గురువారం ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఫహీమ్ దాదా, ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అభిమన్యు, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సాంబ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుని విధుల నుంచి తొలగించాలని, అతని ట్రాన్స్ఫర్ నిమిత్తం గోలేటి కి పంపించడం సరికాదని వెంటనే విధుల నుంచి తొలగించాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. కరస్పాండెంట్ నికోలస్ స్పందిస్తూ వారం రోజుల్లో నిజా నిజాలు తెలుసుకొని అతనిపై ఎంక్వయిరీ నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు విద్యార్థి సంఘాలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, పిడిఎస్యు రాష్ట్ర సమితి సభ్యులు మంజుల సాంబ, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ, పిడిఎస్యు జిల్లా కోశాధికారి గణేష్ పాల్గొన్నారు

## కాన్షీరాంకు భారతరత్న ఇవ్వాలి

**-మార్చి 4న భీమ్ జ్యోతి ర్యాలీ - పోస్టర్లు ఆవిష్కరించిన కాన్షీరాం సోదరి.**



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 8 అక్షరం న్యూస్**
అట్టడుగు జాతులను ఏకం చేసి బహుజన రాజ్యాధికారం వైపు నడిపించిన మాన్యవార్ కాన్షీరాంకు భారతరత్న అత్యున్నత పురస్కారం పొందించాలని మాదిగశక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్నీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 4 న పెద్దపల్లిలో మాదిగశక్తి భీం జ్యోతి ర్యాలీ నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ర్యాలీ పోస్టర్లను పంజాబ్ రాష్ట్రం బుంగా సాహిబ్ గ్రామంలో కాన్షీరాం సోదరి స్వరన్ కౌర్ చేతుల మీదుగా బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వరన్ కు నూతన వస్త్రాలు అందించి సత్కరించారు. అనంతరం సన్నీ మాట్లాడుతూ మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకోకుండా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలు తెలంగాణలో రెండు పార్లమెంటు స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవి, కో కన్వీనర్ ఈదునూరి ప్రేమ్ కుమార్, స్వరన్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే సంబురాలు



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 08 అక్షరం న్యూస్**
గాయత్రి జూనియర్ కళాశాలలో ఈరోజు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడుకోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ సురేష్ వెంకట్ జ్యోతి ప్రజ్వలన చేసారు విద్యార్థులను ఉద్దేశించి గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థి దశలో మీరు మంచి విజయం సాధించినట్లయితే ఉన్నతమైన విద్యకై అర్హత పొంది మంచి ఉద్యోగ స్థాయిలో నిలిచి మీ కళాశాలకు అధ్యాపకులకు మరియు మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని చెప్పారు అంతేకాక మార్చిలో జరిగే ఎగ్జామ్స్ కి అందరూ బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలి అని అన్నారు తరువాత విద్యార్థిని విద్యార్థులు రంగు రంగుల డ్రెస్సులతో ఆటపాటలతో పలువురిని ఆనంద పరిచేలా సాంస్కృతిక కార్యక్రమాలతో ఒకరికి ఒకరు వీడుకోలు చెప్పుకుంటూ డాన్స్ లతో ఆనందంతో ఉత్సహ పరిచారు కళాశాలలో నిర్వహించినటువంటి ఆటల పోటీలలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ఇవ్వడం జరింగింది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## శుక్రవారం డ్రై డే నిర్వహించాలి

**-ప్రతి ఇంటిలో డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలి**
**-కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్ :**
ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం డ్రై డే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. డ్రై డే లో భాగంగా గ్రామపంచాయతిలలోని డంపింగ్ యార్డులను సందర్శించి, సేగ్రి గేషన్ షేడ్స్ నందు సేగ్రి గేషన్ జరిగే విధానాన్ని, కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించాలని చెప్పారు. సేగ్రిగేషన్ షెడ్ పరిసరాలు పరిపరిశుభ్రంగా ఉండేలా చూడాలని చెప్పారు. అలాగే వైకుంఠధామాలు, సేగ్రీగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనాలు, ఇతర కమ్యూనిటీ ప్రాంతాలను పరిశీలించి కలుపు మొక్కలను, పిచ్చి పొదలు తొలగింపుకు చర్యలు చేపట్టాలని, ఇట్టి పనులకు ఉపాధి హామీ పథకం కూలీలు, గ్రామపంచాయతీ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించి పడిపోయిన చెట్లను సరిచేయాలని, చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు నాటాలని చెప్పారు. హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ చర్యల్లో భాగంగా నీరు పోయాలని తెలిపారు.ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. నర్సరీలను గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు విధిగా తనిఖీ చేసి మొక్కల సంరక్షణ చర్యలు, మొక్కలు పెంచుటకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## మైసమ్మ గుడికి విరాళం అందించిన కొలిపాక నర్సయ్య

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 08 అక్షరం న్యూస్**
పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్ట మైసమ్మ గుడి నిర్మాణం కోసం రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న కట్ట మైసమ్మ గుడికి 51000 రూపాయలు విరాళం జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ కొలిపాక నర్సయ్య, వారి కుమారులు కొలిపాక శ్రీనివాస్ కొలిపాక చిరంజీవి కొలిపాక సంపత్ అందించారు. గుడి నిర్మాణం కోసం తమ వంతు సాయం అందించిన కొలిపాక నర్సయ్యను మరియు వారి కుమారులకు కృతజ్ఞతలు తెలియజేసి, హర్షం వ్యక్తం చేసిన రజక సంఘం సభ్యులు



## మండలవ్యాప్తంగా పట్టభద్రులు 2659 ఆన్ లైన్..

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**
ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుండి తల్లాడ మండలవ్యాప్తంగా 2659 మంది పట్టభద్రులు ఆన్ లైన్ చేసుకున్నారని తల్లాడ తహశీల్దార్ వి. రవికుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గతంలో కంటే ఈ ఏడాది పట్టభద్రులు పెరిగారని వెల్లడించారు. 2020 సంవత్సరం కంటే ముందు అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఆన్ లైన్ చేసుకున్న వారి వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు పంపించామన్నారు.



# పార్లమెంట్ చారిత్రక ఘటనల్లో భాగస్వామ్యం కావడం నా అదృష్టం..

**ఇదంతా కేసీఆర్ వల్లే సాధ్యమైంది..**
**మరో అవకాశం ఇస్తే మళ్లీ.. మీ ముందుకు..**
**రాజ్యసభ లో ఎంపీ వద్దిరాజు వీడ్కోలు ఉపన్యాసం..**

**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**

న్యూఢిల్లీ, రాజ్యసభ సభ్యుడిగా తన పదవీ కాలంలో.. చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పలు ఘటనల్లో భాగస్వామ్యం కావడం తన అదృష్టమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇలాంటి అదృష్టం కల్పించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఆజన్మాంతం రుణపడి ఉంటానని చెప్పారు. గురువారం రాజ్యసభ లో పదవీకాలం పూర్తయ్యే సభ్యులకు సభ వీడ్కోలు పలికింది. రిటైరయ్యే సభ్యులందరికీ.. చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ కు ధన్యవాదాలు తెలుపుతూ తన ఉపన్యాసాన్ని మొదలు పెట్టిన రవిచంద్ర.. పదవీకాలంలో సహకరించిన అప్పటి, ప్రస్తుత రాజ్యసభ చైర్మన్లు వెంకయ్య నాయుడు, జగదీప్ ధన్ ఖడ్, పార్లమెంటరి పార్టీ నేత కే. కేశవరావు, పెట్రోలియం సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రమేష్ బిధూరి తదితరులకు రవిచంద్ర కృతజ్ఞతలు చెప్పారు. సభలో ఆయన మాట్లాడుతూ.. ఇరవై నెలల తన పదవీకాలంలో అటు పాత పార్లమెంట్, ఇటు కొత్త పార్లమెంట్ భవనాల్లో కూర్చునే అవకాశం దొరకడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు ఇదే సమయంలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు రావడం.. అందులో ఓటు వేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న.. మహిళా రిజర్వేషన్ బిల్లు పై ఇక్కడే ఇదే సభలో మా పార్టీ తరపున మాట్లాడే అవకాశం రావడం చారిత్రక సంఘటనగా భావిస్తున్న. ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టంలోని.. సమ్మక్క- సారలమ్మ గిరిజన యూనివర్సిటీ నా హయాంలో మంజూరు కావడం మరిచిపోలేని నేపథ్యం..అదే చట్టంలో



పేర్కొన్న విధంగా.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ లోని ఏదైనా ఒక సాగునీటి ప్రాజెక్టు కు జాతీయ హోదా కల్పించాలని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం హామీల అమలుపై దృష్టి సారించాలని.. బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు పర్చాలని.. ప్రధాని నరేంద్ర మోడీ ని కోరారు. కేంద్రం నుంచి నిధుల మంజూరులో రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తూ.. చివరలో.. అధినేత కేసీఆర్ మళ్లీ తనను ఆశీర్వదిస్తే..
ఇదే సభలో తిరిగి అడుగిడుతానని ఆశాభావం వ్యక్తం చేస్తూ.. వద్దిరాజు రవిచంద్ర తన ఉపన్యాసాన్ని ముగించారు.

## వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నందు ఉచిత కంటి ఆపరేషన్లు



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**
లయన్స్ వైరా కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలోఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించిన చోట ఆపరేషన్లు అవసరమని గుర్తుంచిన వీమ్ బంజర మరియు నేరడ గ్రామాలకు చెందిన 10 మంది వృద్ధులకు ఉచితం గా కంటి ఆపరేషన్లు చేసాము అని లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, ఆర్పి లగడపాటి ప్రభాకరరావు, ఉంద్రు వరలక్ష్మి, కొరకొప్పుల దివ్యా, లగడపాటి లక్ష్మీరాజ్యం, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, రామకృష్ణ, కె .గోపి, జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్,ర్యాగింగ్,డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ఫిబ్రవరి 8 సుజాతనగర్ మండలం అక్షరం న్యూస్ :**
వేపలగడ్డలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నవిద్యార్థినీ,విద్యార్థులకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ గారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు.సైబర్ క్రైమ్స్ ర్యాగింగ్ మరియు డ్రగ్స్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు.సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు.మహిళల కోసం పోలీస్ శాఖ తరపున షీ టీమ్స్,భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని తెలిపారు.తెలిసి తెలియక కొంతమంది అమాయకులు ఆన్లైన్లో,మెసేజ్ ల రూపంలో వచ్చిన లింకులను క్లిక్ చేసి తెలియకుండా పోగొట్టుకుంటున్నారని తెలిపారు.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండటమే కాకుండా చుట్టుప్రక్కల వారికి,బంధువులకు కూడా సూచించారు.ప్రస్తుతం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.గంజాయికి బానిసలైన యువకులు ఎక్కడెక్కడ అయితే గంజాయి సేవిస్తున్నారో జిల్లా వ్యాప్తంగా అట్టి ప్రదేశాలను గుర్తించడం జరిగిందని,రవాణా చేసే వారిపైనే కాకుండా గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.ఎవరికైనా నిషేధిత గంజాయి గురించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సూచించారు.సమాచారం తెలియజేసిన వారి వివరాలను గొప్యంగా ఉంచుతామని తెలిపారు.స్కూళ్లు,కళాశాలలలో ర్యాగింగ్ పేరుతో ఎవరైనా వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,చుంచుపల్లి సిఐ పెద్దన్న కుమార్ సుజాతనగర్ ఎస్సై సోమేశ్వర్ కళాశాల యాజమాన్యం వెంకటేశ్వరరావు,లక్ష్మీనారాయణ,సీతారాంప్రసాద్ శ్రీకాంత్ లతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 16న బొగ్గు ఉత్పత్తి స్తంభించాలి

**-వర్కర్స్ యూనియన్ నేత శేషయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్ :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే సమ్మె, బందులో సింగరేణి పర్మనెంట్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని బొగ్గు ఉత్పత్తిని, సంస్థ కార్యకలాపాలను స్తంభింపచేయాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సలహాదారు, స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు దమ్మాలపాటి శేషయ్య కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. స్థానికి ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో గురువారం జరిగిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల కష్టార్జితాన్ని పరిశ్రమల యాజమాన్యాలు, కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతోందని, పోరాడి సాధించుకున్న చట్టాలని కార్మికులకు నష్టం చేసేవిధంగా మార్చివేస్తున్నారని విమర్శించారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతూ కార్మికులను, ఉద్యోగులను నిరుద్యోగులుగా మారుస్తున్నారని విమర్శించారు. బొగ్గు పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తూ ప్రేవేటీకరణను ప్రోత్సహిస్తుందని, అదానీ, అంబానీ జపం తప్ప మోడీ ప్రభుత్వంతో కార్మికులకు, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునే భాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ఈ పరిస్థితిలో 16న జరుగుతున్న సమ్మెలో సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ కేంద్రకమిటీ నాయకులూ వంగ వెంకట్, రమణమూర్తి, వి.మల్లికార్జున్ రావు, కత్తెర రాములు, ఎస్ నాగేశ్వర్ రావు, కిష్టాఫర్, అశోక్, చందర్ పాల్గొన్నారు.




## సమస్యలపై పోరులో జర్నలిస్టుల పాత్ర కీలకం...!

**-జర్నలిజం లో జర్నలిస్టులు రాణించాలి**
**-జర్నలిస్టులు నైతిక విలువలు కలిగి ఉండాలి**
**- కాపీ-పేస్టు వ్యవహారాన్ని కట్టడి చేయాలి**
**-వాస్తవాలను రాయండి.... సమాజాన్ని మేల్కొల్పండి**
**- జె.ఎస్.ఎస్. యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు : వొడ్యాల వేణు**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 08 (అక్షరం న్యూస్):**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ ప్రెస్ క్లబ్, జర్నలిస్టుల సంక్షేమ సంఘం యూనియన్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు వొడ్యాల వేణు జర్నలిస్టులు పాటించవలసిన పలు అంశాలపై గురువారం ఒక ప్రకటన విడుదల చేశారుదేశంలో నాలుగో పిల్లర్లుగా పిలువబడుతున్న మీడియా పటిష్టంగా ఉంటేనే సమాజంలోని మిగతా వ్యవస్థలు స్పృహ తో పనిచేస్తాయని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచి క్షేత్ర స్థాయిలో ఎన్నో సమస్యలను వెలికితీసి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.
భాషా సంపద: తెలుగు ఆంగ్ల భాషల వ్యాకరణం,వాక్య నిర్మాణం,జాతీయాలు,నుడి కారాలు, పద సంపద, తప్పొప్పుల స్పృహ కలిగి ఉండడం తప్పనిసరి. వార్తలను తెలుగులో మంచి సరైన వాక్యాలతో రాయగలిగి ఉండాలి.
భావ సంపద: పరిణామాలు సంఘటనకు సంబంధించి వేగంగా వాటిని అవగాహన చేసుకొని పాఠకులకు అర్థమయ్యే రీతిలో విడమర్చి చెప్పగల భావచైతన్యం, సున్నితత్వం,సునిశితత్వం, మానవతా దృష్టి, ఆవేశం, పట్టుదల జర్నలిస్టులకు ఉండి,పాఠకుల హృదయాలను హత్తుకునే విధంగా సంఘటనల గురించి రాయగలిగి ఉండాలి. సమాజంలో స్త్రీలు,బాలికల కు సంబంధించిన,పలు అంతర్గత గోప్య సమాచారానికి సంబంధించిన వార్తలను నేరుగా బాధితుల పేర్లను ప్రస్తావిస్తూ వార్తలను రాయకూడదని,పోలీసు శాఖ వారు అధికారికంగా ప్రెస్ నోటు విడుదల చేయకున్నా కొందరు సోషల్ మీడియా, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పూర్తి సరైన సమాచారం లేకుండా అత్యుత్సాహంతో వార్తలను బహిర్గతం చేస్తున్నారని, కొన్ని సంఘటనల వార్తల విషయాల్లో జర్నలిస్టులు పరువునష్టం దావా కేసులు, జైలు పాలైన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని,జర్నలిస్టులు పై పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని జాగురూకగా ఉంటూ జర్నలిస్టులు జర్నలిజం లో రాణించాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వొడ్యాల వేణు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా పాలన గ్యాస్ సర్వే పరిశీలించిన ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి..



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)**
వైరా మండలం తాటిపూడి ,గొల్లపూడి, వల్లాపురం గ్రామాలలో మండల అభివృద్ధి అధికారి దగ్గుల కరుణాకర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామాలలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తులు గ్యాస్ పంపిణీ సర్వే ని కరుణాకర్ రెడ్డి పరిశీలించి వారి నుంచి సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించడంతోపాటు పంచాయతీల సెక్రటరీలకు పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం లేకుండా చూడాలని ఏ గ్రామంలో పారిశుద్ధ సమస్యలు రాకూడదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరిలు వేణు, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యంలో మెరిసిన విద్యార్థిని

**- ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్థాయిలో టాపర్**
**- కుటుంబ సభ్యుల అభినందనలు వెల్లువ..**

**హన్మకొండ, ఫిబ్రవరి08, అక్షరంన్యూస్ :**
ఆయుర్వేద మెడిసిన్ ( బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేద మెడిసిన్ అండ్ సర్జరీ ) పరీక్ష ఫలితాల్లో వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ప్రాంతానికి చెందిన విద్యార్థిని పాశికంటి సౌమ్యశ్రీ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్థాయిలో టాప్ ర్యాంక్ సాధించి వరంగల్ పేరును మరో మారు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు పరిచయం చేసింది. వరంగల్, హన్మకొండ అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద విద్యా కళాశాలలో 2014-2015 సంవత్సరంలో బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేద మెడిసన్ అండ్ సర్జరీ విద్యలో చేరింది. అక్టోబర్ లో ఆఖరి సంవత్సరం పరీక్షలు నిర్వహించగా ఈ నెల 11 న ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో ఈ కళాశాల నుంచి పరీక్షలు రాసిన 45 మంది విద్యార్థుల్లో 40 మంది ఉత్తీర్ణులయ్యారు. పాశికంటి సౌమ్యశ్రీ మాత్రం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్థాయిలో టాపర్ గా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్ గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా తన తల్లిదండ్రులు పాశికంటి రమాదేవి, శ్రీనివాస్ ప్రోత్సాహంతోనే తాను యూనివర్సిటీ స్థాయిలో టాప్ ర్యాంక్ సాధించగలిగానని సౌమ్యశ్రీ తెలిపారు. చదువుకుంటున్న సమయంలోనే ప్రసూతి స్త్రీ రోగ చికిత్స, శల్య చికిత్సలో రెండు బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ప్రసూతి స్త్రీ రోగ చికిత్సలో పీజీ చేసి మహిళలకు మంచి వైద్య సేవలను అందించాలని ఉందని తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జలగరి అశోక్**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి08/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోగావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం అయిజ మండలం గుడిదొడ్డి గ్రామం పోలింగ్ బూత్ 55 లో పోలింగ్ బూత్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జలగరి అశోక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి పది సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. గ్రామంలోని రైతులతో జరిగిన సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జె అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రభుత్వం రైతుల యొక్క సంక్షేమం కోసం కృషి చేస్తున్నటువంటి ప్రభుత్వం అని తెలిపారు. 75 సంవత్సరాల స్వతంత్రంలో ఏ ప్రభుత్వం చేయలేనటువంటి రైతుల ప్రయోజనం కోసం యూరియా మరియు డిఏపి సబ్సిడీ కింద సరఫరా చేస్తున్న ప్రభుత్వం ఏదంటే నరేంద్ర మోడీ ప్రభుత్వమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఆయుష్మాన్ భారతి కార్డును ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకొని పది లక్ష రూపాయల బీమాను సద్వినియోగం చేసుకోగలరు. పీఎం కిసాన్ యోజన పథకం కింద రైతులకు 6000 రూపాయలు అందచేస్తున్నారు.మన ప్రాంతం ఇతర ప్రాంతాలతో అనుసంధానం కావాలని సుఖవంతమైనటువంటి ప్రయాణం జరగాలని భారత్ మాలను మన ప్రాంతా%శీ% నుండి చెన్నై మరియు నాగపూర్ పోవడానికి రోడ్డును నిర్మించడం చాలా సంతోషాల దాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, వడ్డె భీముడు, ఇతర నాయకులు పాల్గొన్నారు

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 08:**



గుండెపోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కోమాల్లలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారంగ్రామానికి చెందిన బొల్లపల్లి వెంకటస్వామి (శివ) (42) ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో రోజు వారి దిన చర్యలో భాగంగా ఉదయం కాల కృత్యాలు తీర్చుకోని స్నానం చేస్తుండగా చాతిలో నొప్పి అంటు ఒక్కసారిగా కుప్పకూలీపోయాడు. కుటుంబసభ్యులు గమనించి ప్రవేటు వాహనంలో జనగామ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గం మధ్యలోమృతి చెందాడు మృతుడి కుటుంభాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సిండికేట్ కు అనుమతి ఇచ్చారా...?? అమ్ముడుపోయారా...??

**-మద్యం దందాపై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ చేయాలి..**
**-జిల్లా కేంద్రంలో వందల కోట్లు చేతులు మారుతున్న వైనం**
**-బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం/ ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్ :**

నియోజకవర్గంలో ఎక్సైజ్ అధికారులు మద్యం సిండికేట్ కు అనుమతి ఇచ్చరా ? లేకపోతే సిండికేట్ వ్యాపారులకు అమ్ముడుపోయారా...? అని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రశ్నించారు.గురువారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో యదేచ్ఛగా సిండికేట్ మద్యం దందా నడుస్తున్నా మామూళ్ళ కు అలవాటు పడిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని,ఎమ్మెల్యే గా కూనంనేని గెలిచాక పాల్వంచలో సిండికేట్ దందా నడిపే ఆయన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి జిల్లా కేంద్రంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వారితో నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకొని సిండికేట్ దందా నడిపిస్తున్నాడని ఆరోపించారు.ఏ పార్టీ నాయకుడు ఎమ్మెల్యే గా గెలిచినా లక్షల రూపాయలు ఇస్తూ జిల్లా నియోజకవర్గంలో సిండికేట్ వ్యాపారం ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని దీనిపై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.మద్యం సిండికేట్ దందాపై ఇప్పటికే జిల్లా కలెక్టర్,ఎస్పీకి సైతం వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మొద్దునిద్ర వీడి సిండికేట్ దందా నడుపుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సాయి,అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపూ నిరంజన్ కుమార్,అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్,అల్లకొండ శరత్,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిబాపూలే పాఠశాలలో ఉద్యోగం సాధించిన తవక్కల్ విద్యార్థిని ప్రవళిక

- తవక్కల్ హై స్కూల్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అభినందనలు



మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్, ఫిబ్రవరి8,(అక్షరం న్యూస్):మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల తవక్కల్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థిని కలవేన ప్రవళిక ఫిబ్రవరి-4న విడుదలైన నర్సింగ్ ఆఫీసర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులతో విజయం సాధించింది.ఆ నేపద్యంలోనే ప్రవళిక విద్యార్థినికి పెద్దపల్లిలోని జ్యోతిబాపూలే పాఠశాలలో ఉద్యోగం సైతం వచ్చింది.ఆ శుభ సందర్భంగా కళవేన ప్రవళిక గురువారం మర్యాదపూర్వకంగా తవక్కల్ పాఠశాల చైర్మెన్ అబ్దుల్ అజీజ్ ను ఆమె తండ్రి రాయమల్లుతో కలిసి తవక్కల్ పాఠశాలకు చేరుకొని ఆమెకు చదువు నేర్పిన వాళ్ళ యొక్క సార్..అజీజ్ ను గౌరవంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకుంది.ఆ సందర్భంగా తవక్కల్ విద్యా సంస్థల చైర్మెన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ..ఆ ఉద్యోగం సాధించిన ప్రవళికతో పాటు ఆమె యొక్క తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యంగా తవక్కల్ ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులందరు కూడా క్రమశిక్షణ,పట్టుదలతో చదివి గొప్పగా ఉన్నత స్థాయిలో అభివృద్ధిలో చేరుకోని రాణించాలని ఆయన కోరారు.

# కార్మికుల హక్కుల సాధన ధ్యేయంగా పని చేయాలి

- త్వరలోనే అందరికి ఆమోదయోగ్యంగా పూర్తి స్థాయి కమిటీల నియామకం
- ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం
- ఘనంగా కొత్తగూడెం రీజియన్ జనరల్ బాడీ సమావేశం ,సమావేశంలో పాల్గొన్నఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ : జనక్ ప్రసాద్



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.08/ అక్షరం న్యూస్బీ కార్మిక నేతలు కార్మికుల హక్కుల సాధన ధ్యేయంగా పని చేయాలని ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరి జనక్ ప్రసాద్ కోరారు. ఐఎన్టియుసి కొత్తగూడెం రీజియన్ మాజీ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరి జనక్ ప్రసాద్ మాట్లాడుతూ 10 ఏళ్లుగా కేంద్ర రాష్ట్రలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా యూనియన్ జెండా మోసి సింగరేణి వ్యాప్తంగా దాదాపు 14 వేల ఓట్లు సాధించి 6 ఏరియాలలో గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్త మరియు నాయకులకు ఈ నాలుగు ఏరియాల గెలుపులో ముఖ్య భూమిక పోషించిన రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలు కోసం అటు రాష్ట్ర ప్రభుత్వంపై ఇటు యాజమాన్యంతో పోరాడలంటే యూనియన్ లో అదరం ఐక్యమత్యంతో ఉండటం ఎంతో అవసరమని ,నిన్న హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఐఎన్టియుసి విజ్ఞప్తి మేరకు 35-40 సం వయోపరిమితి పెంపు , సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పై ఒక ప్రకటన చేశారని, నూతన బొగ్గు గనుల ప్రారంభం , సొంత ఇంటి కల సహకారం, ఇన్ కమ్ టాక్స్ రద్దు లాంటివి అమలు కోసం ప్రభుత్వ సహకారం తప్పనిసరి ఉంటుందంది, కొత్తగా నియమించిన కమిటీలు రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు సంజీవ రెడ్డి ఆదేశానుసారం వేశామని, ఎవరు కూడా నిరాశ చెందాల్సిన అవసరం లేదని ,అందరకీ సముచిత స్థానం ఉంటుందని గుర్తు చేశారు. కొత్తగూడెం , ఇల్లందు , మణుగూరు , కార్పొరేట్ నాలుగు ఏరియాల నుండి దాదాపు 400 వందల మంది కార్మికులు పాల్గొన్న ఈ కార్యక్రమం లో సెంట్రల్ సీనియర్ నాయకులు ధర్మపురి , కాంపెల్లి సమ్మయ్య ,శంకర్ నాయక్ , వికాస్ కుమార్ యాదవ్ , ఆల్బర్ట్ , కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం , ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ జే.వెంకటేశం ,మణుగూరు వైస్ ప్రెసిడెంట్ కృష్ణం రాజు, నామ శ్రీనివాస్ రెడ్డి , బట్టి వెంకటేశ్వర్ రావు ,రామ రావ్ ,సోమరాజు, గోచికొండ సత్యనారాయణ, జాన్ ,అభిషేక్ , మెహబూబ్, కరుణాకర్ ,జె.రాజేశ్వర్ రావ్ , అశోక్, బిక్షపతి, గోపి కుమార్ ,సైమన్ , విశ్వేశ్వర్ రావ్, రాజయ్య, చెన్నకేశవ , కుమార్, సర్దార్ పాషా, గౌజ్, క్రాంతి , బాలాజీ ఉమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న పారిశుధ్య పనులు...

- క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ...



బచ్చన్నపేట/ఫిబ్రవరి8/అక్షరం న్యూస్:

గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనలో మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేశారు. వీధుల్లోని పిచ్చి మొక్కలను తొలగించారు. పారిశుద్ధ్య పనుల పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో గ్రామాల్లోని పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శిలు సిబ్బందితో పనులు చేపించాలని ఆదేశించారు.

# ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు

- పేదవారి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం డీసీఎంఎస్ చైర్మన్ : కొత్వాల



భద్రాద్రి జిల్లా పాల్వంచ ఫిబ్రవరి.08 అక్షరం న్యూస్ బీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా ఆరు గ్యారంటీల అమలుకు ప్రణాళికలు రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టిందని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇంటింటికి ఉచిత విద్యుత్ అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. పాల్వంచ కూరగాయల మార్కెట్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళు లర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. కాంగ్రెస్ జిందాబాద్, జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్, సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి, పొంగులేటి, కొత్వాల నాయకత్వం వర్ధిల్లాయి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాల్లో భాగంగానే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజునే మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పుడు ఉచిత విద్యుత్ సౌకర్యాలపై అధికారులు సర్వే చేపడుతున్నారన్నారు. త్వరలోనే గృహలక్ష్మి పథకం అమలుకు ప్రణాళికలు చేపట్టనున్నారన్నారు. పేదవారి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. మిగిలిన పథకాలను కూడా 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.డిఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, చాంద్ పాషా, భట్టు మురళి, హెచ్. మధు, భూక్యా గిరి ప్రసాద్, రేగళ్ల శ్రీను, పాబోలు నాగేశ్వరరావు, సూర్య కిరణ్, పైడిపల్లి మహేష్, శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, కోండం పుల్లయ్య, గంధం నర్సింహారావు, వజ్జల రాము, వీరు, కూరగాయల మార్కెట్ సభ్యులు సత్యనారాయణ, చంద్రశేఖర్, శివ, కృష్ణవేణి, చారి, నరేష్, తాళ్లూరి సత్యనారాయణ, వానపాకుల రాంబాబు, కట్టా సోమయ్య, రాంబాబు, కొండలరావు, నవభారత్ రాము, బాలు తదితరులు పాల్గొన్నారు.

# సిండికేట్ కు అనుమతి ఇచ్చారా...? లేక అమ్ముడుపోయారా...??

- మద్యం దందాపై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ జరిపించాలి
- జిల్లా కేంద్రంలో వందల కోట్లు చేతులు మారుతున్న వైనం బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ :యెర్రా కామేష్



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /ఫిబ్రవరి.08/ అక్షరం న్యూస్ బీ నియోజకవర్గంలో ఎక్సైజ్ అధికారులు మద్యం సిండికేట్ కు అనుమతి ఇచ్చరా ? లేకపోతే సిండికేట్ వ్యాపారులకు అమ్ముడుపోయారా...? అని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రశ్నించారు. గురువారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో యదేచ్చగా సిండికేట్ మద్యం దందా నడుస్తున్నా మామూళ్ళకు అలవాటు పడిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్యే గా కూనంనేని గెలిచాక పాల్వంచలో సిండికేట్ దందా నడిపే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి జిల్లా కేంద్రంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వారితో నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకొని సిండికేట్ దందా నడిపిస్తున్నాడని ఆరోపించారు. ఏ పార్టీ నాయకుడు ఎమ్మెల్యే గా గెలిచినా లక్షల రూపాయలు ఇస్తూ జిల్లా నియోజకవర్గంలో సిండికేట్ వ్యాపారం ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని ఆరోపించారు. సిండికేట్ దందా పై ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మద్యం సిండికేట్ దందాపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఎస్పీకి సైతం వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మొద్దునిద్ర వీడి సిండికేట్ దందా నడుపుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సాయి,అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపూ నిరంజన్ కుమార్,అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్,అల్లకొండ శరత్,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసు వారిని సంప్రదించాలి





- స్కూళ్లు,కళాశాలలలో ర్యాగింగ్ పేరుతో ఎవరైనా వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు
- సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలి జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు
- అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్, ర్యాగింగ్, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం

భద్రాద్రి జిల్లా/ సుజాతనగర్ /ఫిబ్రవరి.08/ అక్షరం న్యూస్

స్కూళ్లు, కళాశాలల్లో ర్యాగింగ్ పేరుతో ఎవరైనా వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. గురువారం సుజాతనగర్ మండలం వేపలగడ్డలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్, ర్యాగింగ్, డ్రగ్స్అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు .ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని వివరించారు. మహిళల కోసం పోలీస్ శాఖ తరపున షీ టీమ్స్, భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని పేర్కొన్నారు. తెలిసి తెలియక కొంతమంది అమాయకులు ఆన్లైన్లో, మెసేజ్ ల రూపంలో వచ్చిన లింకులను క్లిక్ చేసి తెలియకుండా డబ్బులు పోగొట్టుకుంటున్నారని , సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండటమే కాకుండా చుట్టుప్రక్కల వారికి, బంధువులకు కూడా వివరించాలని సూచించారు. ప్రస్తుతం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని , గంజాయికి బానిసలైన యువకులు ఎక్కడెక్కడ అయితే గంజాయి సేవిస్తున్నారో జిల్లా వ్యాప్తంగా అట్టి ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, రవాణా చేసే వారిపైనే కాకుండా గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా నిషేధిత గంజాయి గురించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సూచించారు. సమాచారం తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, చుంచుపల్లి సిఐ పెద్దన్న కుమార్, సుజాతనగర్ ఎస్సై సోమేశ్వర్, కళాశాల యాజమాన్యం వెంకటేశ్వర రావు, లక్ష్మీనారాయణ, సీతారాంప్రసాద్ శ్రీకాంత్ లతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి

- ఆధారు రేషన్ కార్డుల జిరాక్స్ కాపీలను విద్యుత్ సిబ్బందికి ఇవ్వండి...
- గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను పొందండి....
- తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి



**కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 08 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ఇవ్వనుందని తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని పొందాలని సూచించారు. విద్యుత్తు అధికారులే నేరుగా లబ్ధిదారుల ఇంటికి వచ్చి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలను తీసుకుంటారని తెలిపారు. ఈ రెండు రకాల జిరాక్స్ పత్రాలను విద్యుత్ శాఖ అధికారులు లేదా సిబ్బందికి అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- జిల్లాలో 165 పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటుకు అనుమతులు జారీ
- 20 నూతన అంగన్వాడీ భవనాలు నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు
- అన్ని శాఖల అధికారులతో సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి. 08/అక్షరం న్యూస్ బీ యాస్పిరేషన్ బ్లాక్ లో మంజూరైన పనులను సత్వరమే చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారుల ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు మినీ సమావేశపు హాలులో విద్య, వైద్య, గిరిజన సంక్షేమ ఇన్నినీరింగ్, పశు సంవర్ధక శాఖ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ మంచినీరు సరఫరా కానీ గ్రామాల్లో బోర్ వెల్స్ ఏర్పాటు ద్వారా మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. సోలార్ విద్యుత్ ద్వారా మంచినీరు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని, చేపట్టిన పనులు నిరంతరాయంగా జరగాలని పనుల్లో జాప్యం చేయొద్దని ఆదేశించారు. జిల్లాలో 165 పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటుకు అనుమతులు జారీ చేసినట్లు వివరించారు. 274 పశువులకు చికిత్స చేయు ట్రెవిస్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు 240 పనులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పనులకు మొత్తం 2 కోట్ల 35 లక్షల రూపాయలు ఖర్చు కానున్నాయని ,అలాగే 20 నూతన అంగన్వాడీ భవనాలు నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. నూతనంగా చేపట్టనున్న పనులకు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. అట్టి పనులకు సంబంధించి సమగ్ర అంచనా ప్రతిపాదనలు అందచేయాలని ,ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, మహిళా సంక్షేమ అధికారి విజేత, ఎపిఓ జనరల్ డేవిడ్ రాజ్, గిరిజన ఇంజనీరింగ్ అధికారి తానాజీ, పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ పురంధర్, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం భద్రాచలం పంచాయతీరాజ్ ఈ ఈ లు శ్రీనివాసరావు మంగ్య, మిషన్ భగీరథీ ఈ ఈ తిరుమలేష్, ఇరిగేషన్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు జాతీయస్థాయిలో విజయాలు సాధించాలి

## ట్రోఫీలను కైవసం చేసుకున్న కేటిపిఎస్ క్రీడాకారులను అభినందించిన చీఫ్ ఇంజనీర్ : పి.వెంకటేశ్వరరావు



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఫిబ్రవరి. 01/ అక్షరం న్యూస్ బీరాష్ట్రస్థాయిలో నిర్వహించిన టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్టు హాకీ మరియు బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో కేటిపిఎస్ కు చెందిన క్రీడాకారులు హాకి లో రెండవ స్థానం ,బాస్కెట్ బాల్ లో రెండవ స్థానంలో విజయం సాధించి ట్రోఫీలను కైవసం చేసుకున్న క్రీడాకారులను కేటిపిఎస్ 7వ దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు అభినందించారు. ఈసందర్భంగా చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రీడాకారులు రాష్టస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా పథకాలు సాధించాలని ,ఇలాంటి విజయాలు మరిన్ని సాధించి సంస్థకు మంచిపేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఈ సివిల్ ఎస్.యుగపతి ,డి. ఈ .ఎస్. ఎన్. ఎస్ శేఖర్ , గేమ్స్ సెక్రెటరీ వై.వెంకటేశ్వర్లు హాకీ మరియు బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను...







ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా గోపాలపురం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని వైరా కు చెందిన ఖాదర్ అనే వ్యక్తి కి గాయాలు అయ్యాయి.అటు నుంచి వెళుతున్న పెద్ద మునగాల గ్రామ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాసరావు ఆ వ్యక్తిని కూర్చో బెట్టి అంబులెన్స్ ఫోన్ చేసి దగ్గరుండి హాస్పిటల్ కి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మంచి మనసుని పలువురు అభినందించారు.

# సింగరేణి లో రాజకీయ జోక్యం తో డిపెండెంట్ లకు అపాయింట్మెంట్ ఆర్డర్ లు ఇచ్చే విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం..

**గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మద్దీ ఎల్లా గౌడ్.**




గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్:

సింగరేణి లో నూతనంగా అపాయింట్మెంట్ అయ్యే డిపెండెంట్ లకు యాజమాన్యం రాజకీయ జోక్యంతో హైదరాబాద్ లో ఆర్డర్ లు ఇవ్వడాన్ని గుర్తింపుసంఘం ఏఐటీయుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు.గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో మెడికల్ అన్ ఫిట్ గాని లేదా సర్వీస్ లో వివిధ కారణాల వల్ల మరణించిన కార్మికుల వారసులకు డిపెండెంట్ స్కీం కింద గత కొన్ని దశాబ్దాలుగా యాజమాన్యం అపాయింట్మెంట్ ఆర్డర్ లు ఏరియా జి.ఎం. కార్యాలయాల్లో ఇచ్చే వారని,దానిని గత గుర్తింపు సంఘం టిబిజికేఎస్ యూనియన్ కూడా రాజకీయ జోక్యాన్ని ప్రవేశపెట్టి ఆర్డర్ లు ఏరియాల వారిగా ఇవ్వడం మొదలైందని ఆయన అన్నారు.గత ప్రభుత్వం సింగరేణి లో విపరీత రాజకీయ జోక్యం వల్లనే కంపెనీ ఆర్థిక దివాళా తీసిందని ఆయన తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం సింగరేణి లో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని,సంస్థ కు నిర్వహణవిషయంలో స్వేచ్ఛ ఇవ్వాలని,ఆర్థికంగా నష్టం చేసే విధానాన్ని మానుకోవాలని ఆయన అన్నారు.యాజమాన్యం హైదరాబాద్లో డిపెండెంట్ లకు అపాయింట్మెంట్ ఆర్డర్ లు ఇవ్వడానికి లక్షల రూపాయలు దుబారా చేసిందని, ఒక వైపు కార్మికులకు పని ముట్లు కావాలంటే డబ్బులు లేవని చెబుతున్నారని,కార్మికులు కష్టపడి బొగ్గు ఉత్పత్తి పెంచి సంస్థ ను లాభాల్లోకి తీసుకువస్తే వారికి సంబంధించిన సంక్షేమం గురించి నిధులు ఖర్చు చేయకుండా దుబారా చేస్తున్నారని,ఇదంతాప్రాతినిథ్య సంఘం ఐఎన్టీయుసి వల్లనే జరిగిందని కార్మికలంటు న్నారని ఆయన తెలిపారు.హైదరాబాద్ లోడిపెండెంట్ లకు అపాయింట్మెంట్ ఆర్డర్ లు ప్రభుత్వం ద్వారా ఇప్పించే విధానం సరైంది కాదని ఆయన అన్నారు. ఇది ముమ్మాటికీ రాజకీయ జోక్యం వల్లనే జరిగిందని ఆయన తెలిపారు.అదేవిధంగా సింగరేణి లో పదవీ విరమణ చేసిన కార్మికులకు నెలలు గడిచినా యాజమాన్యం వారికి రావలసిన టెర్మినల్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా వారికి వెంటనే చెల్లించే విధంగా చర్యలుతీసుకోవాలని ఆయన యాజమాన్యం ను డిమాండ్ చేశారు.

అదేవిధంగా సింగరేణి లో సర్ఫేస్ లో విధులు నిర్వహించేందుకు యాజమాన్యం జనరల్ మజ్దూర్ లకు,ఎలక్ట్రిషన్ లకు,పిట్టర్ లకు సెలెక్ట్ చేసి లిస్ట్ వేశారని, కాని జనరల్ మజ్దూర్ లకు కౌన్సెలింగ్ ద్వారా సర్ఫేస్ లో పోస్టింగ్ ఆర్డర్ లు ఇచ్చారని, కానీ ఎలక్ట్రీషియన్ లకు, ఫిట్టర్ లకు సర్ఫేస్ లో ఇవ్వలేదని, వారికి కూడా కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఆర్డర్ లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, సిర్ర మల్లికార్జున్,ఎం.ఎ.గౌస్,తాని రాజబాబు, బండారి శ్రీనివాస్, సదా మల్లేశ్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో మెరిసిన ఖని చిచ్చర పిడుగులు

- గోల్డ్ మెడల్ సిల్వర్ పథకాలు సాధించిన ఆర్యన్,రేయాన్.
- అభినందించిన ఎమ్మెల్యేలు మక్కాన్సింగ్,వినోద్ కుమార్











గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్:

ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతగానో దోహదపడు తుందని రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాగూర్ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్లు అన్నారు. ఇటీవల జనవరి 29న సరూర్నగర్ ఎల్బీనగర్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన సెకండ్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో వివిధ దేశాల నుండి 1500 మంది కరాటే లో విద్యార్థులు పోటీపడ్డారు. గోదావరిఖనికి చెందిన ఆర్యన్,రేయాన్ ఇద్దరు కవలలు కరాటే పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించి గోదావరిఖని చిచ్చరపిడుగులు పారిశ్రామిక ప్రాంతానికి పేరు తెచ్చారు.వారి తండ్రి ఎస్కే రియాజ్ కొడుకులను ప్రోత్సహిస్తూ ఉన్నత స్థాయికి తీసుకురావాలని ఆకాంక్షతో వారిని కరాటే పోటీలకు పంపడంతో వారు పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వారిని అభినందించి సత్కరించారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్:**

షబ్ ఎ మెరాజ్ ను పుర స్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని కరీమియా మస్జిద్ లో బి ఆర్ ఎస్ పార్టీ మై నారిటీ నాయకుడు మాజీ వార్డ్ మెంబర్ యూసుఫ్ ఖాన్ తన సొంత డబ్బులతో త న చేతుల మీదుగా విద్యార్థులకు బహుమ తులను ప్రదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర గ్రంథమైన ఖురాన్ తోపాటు నమాజ్ లో పటించే సూ రాలు కలిమాలను కంఠస్థం చేసిన చిన్నా రులకు ప్రోత్సహించి వారిలో ఖురాన్ న మాజ్ చదవడంలో ఆసక్తి పెంపొందాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం బహుమతుల ను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు ఈ కా ర్యక్రమంలో ముస్లిం మత పెద్దలు చిన్నా రులు తదితరులు ఉన్నారు.

## ఎరువుల దుకాణం లను లను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

- నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు
- జిల్లా వ్యవసాయ అధికారి ప్రియదర్శిని



చొప్పదండి/ కరీంనగర్, ఫిబ్రవరి 08 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని ఫర్టిలైజర్, పేస్టిసైడ్, విత్తన దుకాణం లను జిల్లా వ్యవసాయ అధికారి .ప్రియదర్శిని తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాల తనిఖీ లో ఫైవ్ స్ యాప్ ద్వారా తనిఖీ చేసి స్టాక్స్ వెరిఫై చేసి స్టాక్ రిజిస్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్బంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎవరైనా నకిలీ ఎరువులు గానీ, పేస్టిసైడ్ గానీ, విత్తనాలు గానీ రైతులకు అమ్మినచో కఠిన చర్యలు తీసుకోబడుతాయని, వారి దుకాణం లైసెన్స్ రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. ఈ యొక్క తనిఖీ లో చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ పాల్గొన్నారు.

## చౌకబియ్యంపై అజమాయిషీ ఏదీ

**సరిహద్దులు దాటుతున్న పట్టని అధికారులు**



నిజామాబాద్,ఫిబ్రవరి8 (అక్షరం న్యూస్)ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పట్టకుండా ఎన్ని చర్యలు చేపట్టినా ఆగడం లేదు. రూపాయికే కిలో బియ్యం రావడం, బహిరంగ మార్కెట్లో ధరలు పెరగడంతో ఈ బియ్యాన్ని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రూపాయి బియ్యం తినడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. ఇదే అదనుగా కొందరు ఈ బియ్యాన్ని సేకరించి దందా చేపట్టారు. చాలామంది తమకు వచ్చిన బియ్యాన్ని షాపుల వద్దే పదిరూపాయలకు చొప్పున అమ్మేసు కుంటున్నారు. రేషన్ డీలర్లు సైతం కార్డుదారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి అంతకంటే ఎక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముతున్నారు. జిల్లా నుంచి రేషన్ బియ్యం మహారాష్ట్ర ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా అవుతోంది. గిరిజన ప్రాంతాల్లో దుకాణదారులు బియ్యాన్ని తీసుకొని బదులుగా ఇతర నిత్యావసర వస్తువులను ఇస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు లారీల ద్వారా రేషన్ బియ్యం, ఇతర వస్తువులు సరఫరా చేస్తారు. ఈ బియ్యాన్ని పెద్ద ఎత్తున తరలించి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. బియ్యం పక్కదారి పడుతుండడంతో ప్రభుత్వం కఠిన చర్యలు ప్రారంభించినా ఎలాంటి ఫలితం కానరావడంలేదు. ఇటీవల చౌకధరల దుకాణాలను తనిఖీ చేస్తూ సరుకుల పంపిణీని, స్టాక్ నిల్వలను, రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా, మిల్లర్లు రైతుల నుంచి కొనుగోలు చేసిన పంటలు వివరాలను సేకరిస్తున్నారు. పంటల అక్రమ నిల్వలను సైతం పరిశీలిస్తారు. అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకుంటారు. దీంతో ప్రజా పంపిణీ దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకులు పక్కదారి పట్టే అవకాశాలు ఉండవు. ఎంఎల్ఎస్ పాయింట్లలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి బియ్యం సరఫరా చేసే వాహనాల్లో జీపీఎస్ పరికరాలను అమర్చారు. ఫలితంగా రేషన్ వస్తువులు సక్రమంగా దుకాణాలకు చేరే అవకాశాలున్నాయి. ఇకపోతే చౌక బియ్యం తీసుకుంటున్న కొంతమంది వినియోగిస్తుండగా, మరికొందరు అధిక ధరలకు అమ్ము కుంటున్నారు. పౌరసరఫరాల శాఖ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు సైతం రేషన్ దుకాణాలతో పాటు వివిధ ప్రాంతాల్లోని కిరాణ దుకాణా ల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాయి. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన దుకాణాదారులపై కేసులు నమోదు చేస్తున్నాయి. బియ్యం అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రేషన్ దుకాణంలో పంపిణీ చేసిన బియ్యం రీసైక్లింగ్ అయి సన్నబియ్యం రూపంలో అమ్మకాలు సాగిస్తున్నారు. పౌరసరఫరాలశాఖకు మిల్లర్లు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుండగా, వారు రైతుల వద్ద కొనుగోలు చేసిన బియ్యం వివరాలను సైతం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సేకరిస్తుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసే ఇతర వస్తువులు దుకాణాలకు చేరకుండా నిఘా ఉంచుతారు. పంటల అక్రమ నిల్వలపై సైతం వీరు గుర్తిస్తారు. వీరు ప్రతి నెలా ఇందుకు సంబంధిం చిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటారు. అయితే ఎవరెన్ని చర్యలు తీసుకున్నా స్మగ్లర్లు దందా వీడడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

## ఆర్.జి.1 ఏరియా లేడీస్ క్లబ్ ఆద్వర్యంలో బొమ్మల కొలువు







గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్:

ఆర్.జి.1ఏరియా లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో గురువారం ఇల్లందు క్లబ్ లో ఆర్.జి.1లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి చింతల లక్ష్మి శ్రీనివాస్ అధ్యక్షతన "బొమ్మల కొలువు"అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శ్రీమతి శారద బలరాం,విశిష్ట అతిధిగా డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ ఫా సతీమణి శ్రీమతి కళ్యాణి శ్రీనివాస్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయను కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా ముఖ్య అతిధి శ్రీమతి శారద బలరాం మాట్లాడుతూ బొమ్మల కొలువులో అయోధ్య శ్రీ రామ మందిర బాల రాముని నిర్మానం సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలా ఉన్నాయి అలాగే పర్ణశాల, చుట్టు ప్రక్కల ఎ ల ్ల ట ా రి వాతావరణం,సమ్మక్కసారక్క సంస్కృతి అనే వివిధ రకాల బొమ్మలతో పలుఅంశాల పై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. ఇట్టి "బొమ్మల కొలువు"నిర్వహించటం వలన అందరికీ శుభం జరుగుతుందని,మొదట వాటర్ ఫౌంటెన్ కు పూజ చేసి ప్రారంభించడం జరిగినది.అలాగే బొమ్మల కొలువులో గణపతి దేవునికి మంగళ హారతులు ఇచ్చి అందరి మీద కరుణ కటాక్షలు ఉండాలని కోరారు.ప్రతి ఏటా నిర్వహించే "బొమ్మల కొలువు"ఎంతో రమ్యంగా ఉంటుందని,ఇక్కడి వాతావరణం చూడ చక్కని దృశ్యాలతో ఆకట్టు కునేలా ఉన్నాయని అన్నారు.ఈ సందర్బంగా లేడీస్ క్లబ్ సభ్యులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు డ్యాన్స్ లు అందరిని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమములో అర్జీ.1 జియం చింతల శ్రీనివాస్, అర్జీ 1,2,3 జియంలు వారి సతీమణులు మాలతి సూర్యనారాయణ,అలవేణి సుధాకర్,విజయం వెంకటేశ్వర్లు, ప్రియదర్శిని కెవి రావు, పద్మ వెంకటేశ్వర్లు, లలిత గుప్తా లేడీస్ క్లబ్ సభ్యులు చిలక లక్ష్మి, కవిత, రమ తార, హేమలత, శ్రీవాణి, కళ్యాణి లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








## రాష్ట్ర సబ్ జానియర్ అథ్లెటిక్ చంపియన్షిప్ సిద్ధమైన ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం ....





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఆథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ ,ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం లో 10 వ తేదీన జరగబోవు రాష్ట్ర సబ్ జానియర్ అథ్లెటిక్ చంపియన్షిప్ కోసం 400 మీటర్ల అథ్లెటిక్ ట్రక్ ను స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ కోచ్ ఎండి.గౌస్ అధ్వర్యంలో కోచ్ లు నాగేందర్ ,గిరిప్రసాద్ మార్కింగ్ చేశారు.ఈ సందర్బంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలేం రాజు కోచ్ గౌస్ ను అభినందిస్తూ అథ్లెటిక్ ట్రక్ ను పర్మనెంట్ గా ఎలా ఏర్పటు చేయలని, అలాగే క్రికెట్ గేమ్ కు అడ్డురాకుండా నిర్మించాలని కోరారు. ఈ 400 మీటర్ల ట్రక్ ను పూర్తి స్టయి లో కార్మికుల ,వారి పిల్లలు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ స్పాన్సర చేసిన తాండ్ర నారాయణ రావు ట్రస్ట్ ,పొంగళ్లపల్లి వారి కుమారుడు ఎన్ ఆర్ ఐ తాండ్ర వెంకటేశ్వర రావు ను జిమ్ అభినందించరు ,ఈ కార్యక్రము లో స్టఫ్ ఆఫిసర్ జీఎం కొటిరెడ్డి , ఎజిఎం సివిల్ సిహెచ్.రామకృష్ణ ,సెక్యూర్టీ ఆఫిసర్ రమణ రెడ్డి ,జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ ,సెక్రటరి బి.హనుమంత రావు ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ రాసపల్లి రాజెందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అడవుల రక్షణకు కఠిన చర్యలు

**ద్విముఖ వ్యూహంతో అటవీశాఖ కృషి**

**పోలీసుల సహకారంతో స్మగ్లర్లకు చెక్**

భద్రాద్రికొత్తగూడెం,ఫిబ్రవరి8( (అక్షరం న్యూస్)

జిల్లాలో అటవీ భూములను ఆక్రమించే వారిని, అటవీ జంతువులను వేటాడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. అటవీ అధికారులు ఇందుకోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. ఓవైపు అడవుల రక్షణ మరోవైపు హరితహారంలో మొక్కలు నాటడం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోబోతున్నారు. ఇప్పటికే అడవులకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయగా సత్ఫలితాలు ఇస్తున్నాయి. అటవీ సంపదను దోచుకునే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోబోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో అటవీ సంపదను దోచుకునే వారిపై ఇకనుంచి సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.అటవీ భూముల ఆక్రమణ దారులపై చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖ, అటవీ శాఖ సమన్వయంతో పనిచేసే విధంగా ప్రణాళికను రూపొంది స్తున్నారు. ఇందు కోసం పోలీస్, అటవీశాఖలు సంయుక్తంతో పనిచేసి అటవీ సంపదను కాపాడాలన్న లక్ష్యంతో కార్యాచరణ సిద్ధం చేశారు. అటవీ, పోలీస్ శాఖలు సమ న్వయంతో జిల్లాలో అటవీ సంపదను కాపాడుకోవాలని అటవీ అధికారులు అన్నారు. అటవీ సంపద ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒక్కటైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ సంపద అక్రమార్కుల పాలు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ సంపదను కాపాడుకునేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న 20 చెక్‌పోస్టులతో పాటు అదనంగా ఆరు చెక్‌పోస్టుల ఏర్పాటునకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. కలప అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అడవుల రక్షణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో భారీగా మొక్కలను నాటడమే లక్ష్యంగా నిర్ణయించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టారు. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీ ఉంటే మొక్కలను సులువుగా ఆయా గ్రామాల్లో మొక్కలు నాటడంతో పాటు ప్రజలను అత్యధికంగా భాగస్వాములను చేయనున్నారు.నర్సరీలోనే ఆ పంచాయతీల్లో, మండలాల్లో మొక్కలు నాటేలా అధికారులు ప్రణాళికా

రూపకల్పన చేశారు. ఇతర మండలాల నుంచి మొక్కలను తీసుకువచ్చి మొక్కలు నాటేలా కాకుండా ప్రతి గ్రామ పంచాయతీ ఖచ్చితంగా ఒక నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలను పెంచే బాధ్యతను అప్పగించారు. జిల్లాకు నిర్ధేశించిన మొక్కల లక్ష్యాన్ని నాటేందుకు కృషి చేస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేయడంతో విత్తనాల పంపిణీకి చర్యలు చేపడుతున్నారు. టేకు వృక్ష జాతి అంతరించిపోయే దశలో ఉండడం, గృహ, ఫర్నీచర్ అవసరాలతో పాటు, ఎక్కువ విలువ కలగడంతో టేకు మొక్కలు నాటేలా ప్రభుత్వం నిర్దేశించింది. ఎలాంటి వాతావరణంలోనైనా టేకు మొక్కలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందునే టేకు మొక్కలను పెంచనుంది. టేకు మొక్కలు మినహాయిస్తే మిగతా పూలమొక్కలు, పండ్ల మొక్కలను పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రధాన రోడ్ల వెంట నాటనున్నారు. టేకుతో పాటు వెదురు, దానిమ్మ, నిమ్మ, జామ, సీతాఫలం, బొప్పాయి, కర్జూరం, నిద్ర గన్నేరు, మల్బర్ వేప, గానుగ, వేప, కదంబ, గుల్‌మొహర్, మారేడు, స్పాంథోడియా, కరివేపాకు, గోరింట, ఉసిరి, చింత, రేగు, ఈత, నేరేడు తదితర మొక్కలు ఈ నర్సరీలో పెంచనున్నారు.

# అఖండ-2 నిర్మాతగా అల్లు ?





ఫిబ్రవరి8( (అక్షరం న్యూస్)

'అఖండ' విజయం తర్వాత ఈ సినిమాకు బోయపాటి సీక్వెల్ ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే 'అఖండ 2' సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఇంతకీ ఆ వార్త ఏంటి అంటే.. బోయపాటి త్వరలోనే బాలకృష్ణతో 'అఖండ 2' ఎ÷–లాన్ చేస్తున్నట్లు ఈ సినిమాకు అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరించనున్నట్లు తెలుస్తుంది. ఈ ఏడాది చివర్లో జరగనున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికల రాజకీయ ప్రచారానికి విరామం తీసుకోనున్నారు బాలకృష్ణ. ఇక ఎన్నికల అనంతరం బాలయ్య 'అఖండ 2' షూటింగ్‌ను ప్రారంభించనున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి



ఉంది. టాలీవుడ్ మాస్ కమర్షియల్ మాస్ బ్లాక్‌బస్టర్స్ దర్శకుడు బోయపాటి శ్రీను, అగ్ర నిర్మాత ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్‌లు త్వరలో ఓ సినిమాకు చేతులు కలపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇంతకుముందు సరైనోడు సినిమా రాగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుంగా అల్లు అర్జున్‌కు మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇక 2016 తర్వాత అల్లు అరవింద్, బోయపాటి చేతులు కలుపుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మొదట అల్లు అర్జున్‌తో ఈ సినిమా ఉండబోతుందని అందరూ అందరూ అనుకున్నారు. కానీ అనుహ్యంగా ఈ ప్రాజెక్ట్‌లోకి బాలకృష్ణ వచ్చి చేరాడు.

# డబ్బు కోసం పెళ్లిపేరుతో మోసం

**మహిళా నిర్మాతపై కేసు నమోదు**

ఫిబ్రవరి8( (అక్షరం న్యూస్)

డబ్బు కోసం పెళ్లి పేరుతో మోసం చేయడంతోపాటు వేధింపులకు పాల్పడుతున్న మహిళా నిర్మాతపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. గతంలో జరిగిన పెళ్లిళ్ల విషయాన్ని దాచిపెట్టి ఓ మహిళ ప్రేమ పేరుతో యువకుడిని పెళ్లి చేసుకుంది. అతని వద్ద నుంచి అందినకాడికి డబ్బు దండుకుంది. తీరా ఆమె గురించి ఆరా తీయగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. దాంతో తాను మోసపోయాయని ఆ యువకుడు పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వెంకటగిరి ప్రాంతానికి చెందిన పుల్లంశెట్టి నాగార్జున బాబు (35) సినీ ఇండస్ట్రీలో కెమెరా అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. 'భైరవపురం' సినిమా షూటింగ్ సమయంలో చిత్ర నిర్మాతగా వ్యవహరించిన గుడివాడ ఆశా మల్లికతో పరిచయం ఏర్పడింది. సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాత ఆ మహిళ నిర్మాత నాగార్జున బాబుకి ఫోన్ చేసి డిన్నర్‌కు ఆహ్వానించింది. డిన్నర్ తర్వాత వారిద్దరి మధ్య శారీరక సంబంధం ఏర్పడింది. కొన్నాళ్ల తర్వాత తాను గర్భం దాల్చానని నాగార్జునకు చెప్పింది. అంతకుముందే తనకు పెళ్లి అయిందనే విషయాన్ని చెప్పి భర్తకు విడాకులు ఇచ్చి పెళ్ళి చేసుకుందామని ఆశా మల్లిక నాగార్జున బాబుకు చెప్పింది. దీనికి కూడా అతను ఒప్పుకోవడంతో ఇద్దరు చిలుకూరి బాలాజీ దేవాలయంలో పెళ్లి చేసుకున్నారు.

అనంతరం ఆమె అతని నుంచి రూ. 18,50,000లను నేరుగా, మరో రూ. 10 లక్షలనును ఆమె బ్యాంక్ అకౌంట్‌లోకి జమ చేయించుకుంది. డబ్బు అందాక ఆమె ప్రవర్తనలో మార్పు గమనించాడు నాగార్జున. తరచూ గొడవలు పడుతుండటంతో ఆమెపై అనుమానంతో వచ్చిన నాగార్జునబాబు ఆరా తీయగా అప్పటికే ఆమెకు రెండు వివాహాలు అయ్యాయని, ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిసింది. కానీ తనకు ఒక వివాహం అయ్యిందని, పిల్లలు లేరని చెప్పి తనను మోసం చేసి పెళ్లి చేసుకుని డబ్బులు కాజేసిందని గ్రహించాడు. గతంలోనూ ఆమె పలువురిపై పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టి వారిని ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిసింది. వైజాగ్ గాజువాక పోలీస్ స్టేషన్ లో భరత్ అనే వ్యక్తిపై, కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్లో శ్రీనివాస్ అనే వ్యక్తిపై, నార్సింగ్ ఠాణాలో కార్తికేయ అనే వ్యక్తులపై కేసులు నమోదు చేసింది. తనను కూడా బ్లాక్‌మెయిల్ చేసి ఇబ్బందులకు గురిచేస్తుందంటూ నాగార్జున జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఆశా మల్లికకు సంబంధించిన మోసాల చిట్టాను పోలీసుల ముందు ఉంచాడు. తాను నమోదు చేయించిన కేసును రాజీ చేసుకోవాలంటే ఆస్తిలో వాటా ఇవ్వాలని బెదిరిస్తోందని నాగార్జునబాబు పోలీసులకు తెలిపారు. ఆశా మల్లికపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అడ్వెంచర్ మూవీ ఊరు పేరు భైరవకోన




ఫిబ్రవరి8( (అక్షరం న్యూస్)

యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోనస విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్య థాపర్ , వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కేల్ లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులలో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం ఫిబ్రవరి16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ వర్ష బొల్లమ్మ'ఊరు పేరు భైరవకోన' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. చిత్రకత చాలా కొత్తగా, అద్భుతంగా అనిపించింది. అసలు ఇలాంటి కథ ఎలా అలోచించగలిగారో అనిపించింది. ఇలాంటి పాత్ర గతంలో ఎప్పుడూ చేయలేదు. చేయగలనా? లేదా? అని ఆలోచించుకోవడానికి కొంత సమయం అడిగాను. తర్వాత ఆనంద్ కంప్లీట్ నేరేషన్ ఇచ్చారు. అది విగానే చాలా ఆనందంగా అనిపించింది. చేయగలననే నమ్మకం కుదిరింది.

ఇందులో భూమి అనే పాత్రలో కనిపిస్తాను. భూమి ట్రైబల్ గర్ల్. తన ఊర్లో తనొక్కరే చదువుకున్న అమ్మాయి. చూడటానికి అందంగా అమాయకంగా కనిపిస్తుంది. తప్పుని నిలదీసే ధైర్యం వున్న అమ్మాయి. ఆ పాత్ర బలం సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు అర్థమౌతుంది. స్వాతిముత్యం, మిడిల్ క్లాస్ మేలోడీస్ చిత్రాల్లో గర్ల్ నెక్స్ట్ డోర్ పాత్రల్లో కనిపించాను. ఇందులో మాత్రం గర్ల్ నెక్స్ట్ ఫారెస్ట్ పాత్ర అనాలి ట్రైలర్ లో చూస్తే నాకు




ఒక యాక్షన్ సీన్ ఉంటుంది. భూమి పాత్రలో చాలా పవర్ వుంది. నేను హిల్ స్టేషన్(కూర్గ్) నుంచి వచ్చాను. పక్రుతి జీవితంలో ఒక భాగం. నిజ జీవితంలో కూడా మేము చెట్లు, నదులు, కొండలు, జంతువులని ఆరాధిస్తాం. ఆ రకంగా భూమి పాత్ర నేను రిలేట్ చేసుకునే విధంగా వుందని వివరించారు.




## అనసూయ సినిమా అరి కి డిమాండ్

ఫిబ్రవరి8( (అక్షరం న్యూస్)



సినిమాలో కంటెంట్ ఉంటే చాలు.. అది తక్కువ బడ్జెట్ చిత్రమైనా కూడా దానిని రీమేక్ చేయడానికి ఇతర భాషల స్టార్లు ముందుకు వస్తారు. ప్రస్తుతం అనసూయ లీడ్ రోల్‌లో నటిస్తున్న మూవీకి కూడా అదే పరిస్థితి ఏర్పడింది. యాంకర్ నుండి యాక్టర్‌గా మారిన అనసూయ చేతిలో పలు సినిమాలు ఉండగా.. అందులో 'అరి' కూడా ఒకటి. ఈ సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాకముందే కోలీవుడ్, బాలీవుడ్ నుండి దీని రీమేక్ కోసం పోటీ మొదలయ్యిందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే దీని రీమేక్ రైట్స్ కోసం ఒక బాలీవుడ్ స్టార్ లైన్‌లో ఉండగా.. తాజాగా ఒక కోలీవుడ్ హీరో కూడా ఇందులో యాడ్ అయ్యాడని సమాచారం. ద్రుచులు, అరిషడ్వర్గాలు అనే కొత్త రకం కాన్సెప్ట్‌తో 'అరి' తెరకెక్కింది. ఈ సినిమాలో వినోద్ వర్మ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. మనుషుల్లో ఉండే లోతైన కోరికలను తీర్చే పాత్రలో వినోద్ వర్మ కనిపించనున్నాడు. ఇక కోరికలు తీరాలి అనుకునేవారు ఒక్కొక్కరుగా వచ్చి తనకు చెప్పుకుంటారు. అదే సమయంలో వారందరి చేత నేరాలకు పాల్పడేలా చేస్తాడు వినోద్ వర్మ. ఆ తర్వాత వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు వస్తాయి, ఎలా మలుపులు తిరుగుతాయి అనేది మిగిలిన కథ. అలా కోరిక తీరడం కోసం తన వద్దకు వచ్చే ఒక పాత్రలో అనసూయ భరద్వాజ్ కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్ విడుదల అవ్వగా.. మూవీ రిలీజ్‌కు మాత్రం సమయం పడుతుంది. ఇంతలోనే 'అరి' రీమేక్ గురించి టాలీవుడ్‌లో చర్చలు మొదలయ్యాయి.

## మార్పు తీసుకొచ్చే నాయకుడికి మద్దతు

**విజయ్ పొలిటికల్ ఎంట్రీపై ఉపాసన**

ఫిబ్రవరి8( (అక్షరం న్యూస్)



తన పనులు, కుటుంబ బాధ్యతలతో బిజీగా ఉండే మెగా కోడలు ఉపాసన సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటారు. తన యాక్టివిటీస్‌ను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాలతోపాటు రాజకీయం గురించి కూడా మాట్లాడారు. తాను మాత్రం రాజకీయాల్లోకి రానని స్పష్టం చేశారు. మార్పు తీసుకువచ్చే నాయకుడికి మద్దతు ఇస్తానని పేర్కొన్నారు. తమిళనాడులో విజయ్ రాజకీయ రంగ ప్రవేశంపై ఆమె స్పందించారు. 'సినీ పరిశ్రమకు చెందిన చాలా మంది రాజకీయాల్లో రాణించారు. ముఖ్యమంత్రులుగా సేవలందించారు. విజయ్ నటుడిగా ఎంతో మంది హృదయాలను గెలుచుకున్నారు. ఆయనకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ. ఇప్పుడు ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారంటే అది గొప్ప విషయం. సమాజంలో మార్పు రావాలని కోరుకునే లీడర్ ఎవరైనా సపోర్ట్ చేయాలనేది నా అభిప్రాయం. ఒకవేళ అలాంటి వాళ్లకు సపోర్ట్ చేయకపోయినా.. వెనక్కి మాత్రం లాగకూడదు. విజయ్ గొప్ప రాజకీయనాయకుడు అవుతారని భావిస్తున్నానని అన్నారు. అయితే ఇప్పటి దాకా ఉపాసన తన చిన్న మావయ్య పవన్ కల్యాణ్, జనసేన పార్టీ గురించి ఎక్కడా మాట్లాడలేదు. కానీ ఇప్పుడు విజయ్ రాజకీయరంగ ప్రవేశం గురించి మాట్లాడటం ఆసక్తి రేకెత్తిస్తోంది. ఆమె మాటల్ని దాన్ని బట్టి చూస్తే పవన్ కళ్యాణ్ కు కూడా సపోర్ట్‌గా నిలిచే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. సినిమాల గురించి చెబుతూ 'నేను తెలుగు, తమిళ సినిమాలను సబ్ టైటిల్స్‌తో చూస్తాను. ఈ మధ్య అలా చాలా చిత్రాలను చూసి ఎంజాయ్ చేశా. ఈ ఏడాది రానున్న 'గేమ్ ఛేంజర్', 'ఇండియన్ 2' కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. 'గేమ్ ఛేంజర్' షూటింగ్ సమయంలోనే మాకు పాప పుట్టింది. అందుకే ఆ చిత్రం మాకు ప్రత్యేకం. చరణ్ నటించిన 'ఆర్ఆర్ఆర్'కు ఆస్కార్ వచ్చిన తర్వాత గేమ్ ఛేంజర్ షూటింగ్‌కి వెళితే.. అక్కడ అందరూ నాటునాటు స్టెప్ వేసి అలరించారు. అది చూసి చాలా ఆనందమేసిందని తెలిపారు. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా కథానాయిక.

## ఖచ్చితత్వం పాటిస్తున్న నిర్మాతలు

- **ఖర్చులు తడిసిమోపెడయితే సినిమాలకు ఫుల్‌స్టాప్**

ఫిబ్రవరి8( (అక్షరం న్యూస్)అక్కడ ఉన్నది స్టార్ హీరో అయినా.. మీడియం రేంజ్ హీరో అయినా.. ఎవరైనా కూడా తమకు వర్కౌట్ కాదు అంటే నిర్మొహమాటంగా సినిమాలను ఆపేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి ట్రెండ్ తెలుగు ఇండస్ట్రీలో ఎక్కువగా కనిపిస్తోంది. సాయి ధరమ్ తేజ్, సంపత్ నంది కాంబినేషన్‌లో రావాల్సిన గాంజా శంకర్ సినిమాను ఆదిలోనే ఆపేశారు సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్. దీనికి కారణం ఆ సినిమా బ్జడెట్ ఇష్యూస్ అని తెలుస్తోంది. సాయి ధరమ్ తేజ్ ఈ సినిమా కోసం దాదాపు 15 కోట్ల రెమ్యూనరేషన్ అడిగినట్టు తెలుస్తుంది. అలాగే ఫైనల్ బ్జడెట్ పేపర్ మీదే 60 కోట్ల వరకు పెరగడంతో.. నిర్మాతలు ముందుగానే జాగ్రత్త పడి ఆపేసినట్టు తెలుస్తోంది. లాంటి విషయమే గోపీచంద్ మలినేని, రవితేజ సినిమాకు కూడా జరిగింది. 3 హిట్స్ ఇచ్చిన కాంబినేషన్ అయినా కూడా బ్జడెట్ వర్కవుట్ కాకపోవడంతో.. ఈ సినిమాను పూజా కార్యక్రమాలతోనే ఆపేశారు మైత్రి మూవీ మేకర్స్. ఇదే సినిమాను అజిత్ హీరోగా ఎ÷–లాన్ చేస్తున్నాడు గోపీచంద్. ఇక నాని, తమిళ దర్శకుడు శిబి చక్రవర్తి కాంబినేషన్ లో రావాల్సిన సినిమాను కూడా నిర్మాత శ్రీనివాసా చిట్టూరి బ్జడెట్ కారణంగానే ఆపేశాడు. ఈ సినిమాకు 100 కోట్లు అవుతుందని దర్శకుడు చెప్పడంతో.. నాని మీద అది వర్కౌట్ అవ్వదని వెనక్కి తగ్గాడు నిర్మాత. కేవలం ఇవి మాత్రమే కాదు.. ఇంకా చాలా సినిమాలు బయటికి రాకుండా ఆగిపోవడానికి కారణం బడ్జెట్ మాత్రమే. విజువల్ వండర్స్ అయితే ఎన్ని వందల కోట్లు పెట్టడానికైనా నిర్మాతలు రెడీగా ఉంటారు. కానీ రొటీన్ కమర్షియల్ సినిమాల కోసం కూడా 60 నుంచి 100 కోట్లు పెట్టాలి అంటే రిస్క్ తో కూడుకున్న వ్యవహారమే. అందుకే నిర్మొహమాటంగా ఆ సినిమాలను ఆపేస్తున్నారు. ఇది కూడా ఒకందుకు మంచిదే అంటున్నారు విశ్లేషకులు. దీని వల్ల దర్శకులు ఒకటికి పది సార్లు ఆలోచించుకుని బ్జడెట్ లెక్కలు చెప్తారు.

## గుంత మిట్ట రామేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట పోస్టర్‌ను విడుదల చేసిన జర్నలిస్టులు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి08/అక్షరం న్యూస్:** మండల పరిధిలో విగ్రహ పోస్టర్ విడుదల చేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు. అనంతరం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్మించిన శ్రీశ్రీశ్రీ భమరాంభిక గుంత రామలింగేశ్వరస్వామి దేవస్థానముల విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను గురువారం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల తేది 12 సోమవారం నుండి 14 వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహిస్తామని ముఖ్యంగా మాఘ శుద్ధ పంచమీ 14 వ తేది ఉదయం 10: 17 ని,లకు రేవతి నక్షత్ర యుక్త మేష లగ్నం నందు యంత్రప్రతిష్ట జరుగుతుందని అన్నారు.కావునా ప్రజలు, భక్తులు,పూజా కార్యక్రమాల్లో పాల్గొని ధన,కనక,వస్తు, రూపేణ సహాయ సహకారాలు అందించి స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తోటపల్లి రఘుశర్మ, దేవాలయం భక్తాదులు, గ్రామ పెద్దలు, శివభక్త బృందం పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతిపరురాలు కంబాల పుల్లమ్మ మృతి



**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్ ):** తల్లాడ మండలం బాలపేట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సానుభూతిపరురాలు కంబాల పుల్లమ్మ వయస్సు (80)సం" గురువారం మృతి చెందారు. వారికి నలుగురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు పులి వెంకట నరసయ్య మృతదేహంపై జెండా కప్పి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర రావు మాట్లాడుతూ పుల్లమ్మ చివరి శ్వాస వరకు ఎర్రజెండాని సిపిఎం పార్టీని నమ్ముకుని ఉన్నారని అన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం ఏన్కూరు మండల కమిటీ సభ్యులు గుడ్ల వెంకటేశ్వరరావు, సూదా హనుమంతరావు, తుమ్మలపల్లి వెంకటయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు, (కెవి )కోసూరి వెంకటేశ్వరరావు, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, బాలపేట సర్పంచ్ కోసూరి వెంకట నరసరావు, పడాల రత్తయ్య, చిట్టెం నరసింహారావు, దుగ్గినేని సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సలహాదారును కలిసిన ఎన్టిపిసి ఐఎన్టీయూసీ జాతీయ నాయకుడు



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండంకు చెందిన అరకరా వేణుగోపాలరావు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన సందర్భంగా ఐఎన్టియుసి జాతీయ నాయకుడు మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ బాబర్ సలీం భాష హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కొద్దిసేపు రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. రామగుండానికి చెందిన వేణుగోపాలరావుకు ఉన్నత పదవి దక్కడం పట్ల బాబర్ సలీం పాష హర్షం వ్యక్తం చేశారు.

## పది విద్యార్థులపై స్పెషల్ ఫోకస్

- పాఠశాలల్లో గ్రాండ్ టెస్టుల నిర్వహణ



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):** పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే దృక్పథంతో మండల విద్యాశాఖ అధికారి, స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 370 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. గతంలో కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళు తున్నారు. తరగతి గదుల్లో పాఠాలు బోధిస్తూనే వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. ఈ మేరకు మండలంలోని ముల్కనూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్, డి ఎల్ పి ఓ సుదర్శన్ ముల్కనూర్ మోడల్ స్కూల్ ను గురువారం సందర్శించారు. ముందుగా అనారోగ్యంతో పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి, విద్యార్థులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పాఠశాలలో నిర్వహించే గ్రాండ్ టెస్టులకు హాజరయ్యేలా చూడాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచించారు. ఇందులో ప్రిన్సిపల్ బండి కుమార్, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, ఏఎన్ఎం, ఆశా లు ఉన్నారు.

## సింగల్ విండో చైర్మన్

- ముగ్గురు చెట్టు ఆసక్తిగా మారిన చైర్మన్ పదవి. !



**ఓదెల/ పెద్దపల్లి పిబ్రవరి 08(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పొత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ మద్దెల కమల పై అవిశ్వాస తీర్మానానికి సొంత పార్టీ టిఆర్ఎస్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లతో కలిసి అవిశ్వాస తీర్మానం పెట్టాలని జిల్లా డిప్యూటీ రిజిస్టర్ ఆడిట్ అధికారి బి రామ్మోహన్ కు బుధవారం అవిశ్వాస తీర్మానం పెట్టాలని సంతకాలు చేసి ఇచ్చిన సంగతి తెలిసింది డైరెక్టర్లు అందరినీ క్యాంపుకు తరలించారు ముగ్గురు సీనియర్ కాంగ్రెస్ డైరెక్టర్లు పోటీ పడుతున్నట్లు సమాచారం? చైర్మన్ పై ఉత్కంఠ భరితం గా చర్చ జోరుగా సాగుతుంది చైర్మన్ వైస్ చైర్మన్ ఎవరిని వరించబోతుందో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్న కార్యకర్తలు నాయకులు

# స్కూల్ విద్యార్థులచే ఫ్లాష్ మాబ్ అవగాహన కార్యక్రమం..






- రోడ్డు భద్రత మహోత్సవాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో
- ట్రాఫిక్ రూల్స్ పై, ఫ్లాష్ మాబ్ మరియు అవేర్నెస్ ప్రోగ్రాం

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 08 (అక్షరం న్యూస్):** రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్ వారి సహకారంతో వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి ముందు ట్రాఫిక్ రూల్స్ పై, ఫ్లాష్ మాబ్ మరియు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వేములవాడ ట్రాఫిక్ ఆర్ ఎస్సై దిలీప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు నిబంధనలు పాటించాలని ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడపరాదని రాంగ్ సైడ్ డ్రైవింగ్ మరియు ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయరాదని రోడ్డు నిబంధనలు పాటించి వారి ప్రాణాలను రక్షించుకోవాలని వారి కుటుంబ సభ్యుల ప్రాణాలు రక్షించుకోవాలని పేర్కొనడం జరిగింది.

## మహాలక్ష్మి పథకానికి లబ్ధిదారుల క్షేత్ర తనిఖీలు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్):** మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ పథకానికి లబ్ధిదారుల క్షేత్ర తనిఖీలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో గ్యాస్ సిలిండర్ పథకం క్షేత్ర తనిఖీలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం క్రింద రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ అందించేందుకు లబ్ధిదారుల క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో ఈ పథకం కొరకు

3 లక్షల 20 వేల 605 దరఖాస్తులు రాగా, ఒక లక్షా 70 వేల 655 రేషన్ కార్డ్ డాటాబేస్ తో మ్యాపింగ్ అయివున్నట్లు ఆయన తెలిపారు. మిగులు ఒక లక్షా 49 వేల 950 దరఖాస్తులపై క్షేత్ర తనిఖీలు చేయాలన్నారు. దరఖాస్తుల్లో గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుని నెంబరు పొందుపర్చని చోట వివరాలు సేకరించాలన్నారు. కుటుంబం యూనిట్ గా దరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో 34 మంది గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నట్లు, ప్రతి వినియోగదారుడు గ్యాస్ కనెక్షన్ ను ఆధార్ తో లింక్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి అట్టి విషయం నమోదు చేయాలన్నారు. లబ్ధిదారుల పరిశీలనలో

ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష లో జెడ్పి సిఇఓ అప్పారావు, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎస్వో అంకుర్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఎస్వో విమల్, డిస్ట్రిబ్యూటర్లు కిరణ్, మనోజ్, వాసు, నగేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ప్రైవేటుకరణను ఉపసంహరించుకోవాలి






- 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి.
- డివైసిఎల్సి కి వినతి పత్రం ఇచ్చిన ఐఎఫ్టియు

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్:** ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపు మేరకు పరిశ్రమల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని ,4 లేబర్ కోడ్ లను రద్దుచేయాలని,నెలకు 26 వేల కనీస వేతనం అమలుచేయాలని,మోడి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం ఐఎఫ్టియు ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన ప్రదర్శన,సభ అనంతరం డివై సి ఎల్ సి శ్రీనివాసులు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఏ కృష్ణ,ఎం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, జే.సీతారామయ్య, జి. అనురాధ, కె విశ్వనాథ్, సహాయ కార్యదర్శులు ఎండి.రాసుద్దిన్, ఎస్.శ్రీధర్, పి.శివబాబు,కోశాధికారి పి.వరదయ్య, నాయకులు ఎల్.విశ్వనాథం,సాయిలు,మేకలరామన్న ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుడిసెల తొలగింపు





- పంచాయతీ కార్యదర్శి అత్యుత్సాహం
- తీవ్రంగా తప్పుబట్టిన సిపిఐ

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):** ప్రభుత్వ భూమిలో పేదలు నిర్మించుకున్న గుడిసెలను భీమదేవరపల్లి పంచాయతీ కార్యదర్శి అత్యుత్సాహంతో కూల్చివేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల శివారులోని 120 సర్వే నంబర్ లో ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటంలో భాగంగా ఇండ్లు లేని నిరుపేదలు, ఇల్లు నిర్మించుకొని ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు. ఈ మేరకు తాము వేసుకున్న గుడిసెలను ఈ నెల 5 న ఉన్నపలంగా నేలమట్టం చేయడంతో గుడిసె వాసులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. భీమదేవరపల్లి పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి గుడిసెలను కూల్చివేశారని గుడిసె వాసులు వాపోయారు. పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనం చెట్లు తొలగించారని, తమపై పంచాయతీ కార్యదర్శి నిరాధార ఆరోపణలు చేశారన్నారు. పల్లె ప్రకృతి వనానికి, తాము వేసుకున్న గుడిసెలకు చాలా దూరం ఉందని, కావాలనే తమపై అక్కసుతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు గుడిసె వాసులు ఆరోపిస్తున్నారు. గుడిసె వాసులు వేసుకున్న భూమి, గ్రామ పంచాయతీ కే చెందినదనడానికి ఎలాంటి రికార్డులు లేకపోవడం విశేషం. ఒక వేళ ప్రభుత్వ భూమిని, పల్లె ప్రకృతి వనం కింద గ్రామపంచాయతీకి ఇచ్చినట్లయితే, రెవిన్యూ అధికారులు అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని గ్రామపంచాయతీ కి ఇచ్చేవారు. కానీ ఇక్కడ అలాంటివి ఏమి లేకపోవడం గమనార్హం. గుడిసె వాసులపై కోపంతో కేవలం పంచాయతీ కార్యదర్శి తన వ్యక్తిగతంగా, సొంత నిర్ణయాలతో గుడిసెలను తొలగించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక బాధ్యతాయుతమైన హోదాలో ఉండి నిరుపేదల పై అధికారం ప్రదర్శించడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. పేదల గుడిసెలను తొలగించడంపై సిపిఐ పార్టీ తీవ్రస్థాయిలో తప్పుబట్టింది. జరిగిన ఘటనపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా, స్పందించడం లేదు.

## జనగామ రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్




**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 8:** రఘునాథపల్లి (జనగామ రూరల్) సిఐగా ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ సిఐగా పని చేసిన ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి వరంగల్ ఐటీ సెల్ కు బదిలీ కాగా, ఆయన స్థానంలో జనగామలో సిఐగా పని చేస్తున్న ఇ.శ్రీనివాస్ ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భ ద్రతల పరిరక్షణ కోసం అంకిత భావంతో కృషి చేస్తానని. అందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు.

## వెల్దిలో పారిశుధ్య పనుల పరిశీలన

**- జనగామ అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 8:** గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా రెండవ రోజయిన గురువారం మండలంలోని వెల్ది గ్రామంలో జనగామఅడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ గురువారం పర్యటించి పారిశధ్య పనులకు సంబంధించిన వివరాలను ప్రజల నుండి అడిగి తెలుసుకోని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో మహాలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించి నివేదికను త్వరితగతిన పంపించడానికి పంచాయతీ కార్యదర్శి తో పాటు అంగన్వాడి కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలని కోరారు కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రఘునందన్ రెడ్డి కార్యదర్శి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## బాలిక మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన సురేష్ యాదవ్..

**- దోషులను కఠినంగా శిక్షించాలి**



**నర్సంపేట,08 ఫిబ్రవరి, అక్షరం న్యూస్:** భువనగిరి హాస్టల్లో మరణించిన బుధరావుపేట గ్రామానికి చెందిన బాలిక మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసిన నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామానికి చెందిన (నర్సంపేట ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి) భషబోయిన సురేష్ యాదవ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మరణాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. స్థానిక జిల్లా మంత్రులు స్పందించి తక్షణమే వారి కుటుంబాలను ఆదుకొని న్యాయం చేయాలని అన్నారు. చనిపోయిన బాలికల కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షల ఎక్రేషియా, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. అలాగే మరణించిన ఈ ఇద్దరు బాలికలు పూర్వపు వరంగల్ జిల్లాలోని బలహీన వర్గాలకు చెందిన నిరుపేద వారని అన్నారు. అందులో ఒకరు నర్సంపేట నియోజకవర్గం, ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన కోడి భవ్య, అదేవిధంగా ఘన్పూర్ నియోజవర్గానికి చెందిన మరొక బాలిక ప్రభుత్వ నిర్లక్ష్యం,మరియు హాస్టల్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే తమ పిల్లలు మరణించారని బాధిత తల్లిదండ్రులు కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మనోధైర్యాన్ని ఇచ్చారు.అలాగే వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శలో సురేష్ యాదవ్,తో పాటు వారి తోటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశం

**- సమన్వయకర్తగా పాల్గొన్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే: జాజాల సురేందర్**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్:** ఈనెల13న బిఆర్ఎస్ అ ధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయ కత్వంలో జరగబోయే భారీ బహిరంగ సభ ఏర్పాట్లలో భాగంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎ మ్మెల్యే పార్టీ సమన్వయకర్త జాజాల సురేం దర్ నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నో ముల భగత్ ట్రైకార్ మాజీ చైర్మన్ రామ్ చంద్రు నాయక్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగా ణ వ్యతిరేక వైఖరిని ఖండించారు కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు"ఛలో నల్లగొండ' భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలివ చ్చి సభను విజయవంతం చేయాలని ప్రజ లకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలు పునిచ్చారు అనంతరం చలో నల్గొండ పోస్ట ర్ ని ఆవిష్కరించారు.ఈ సమావేశంలో బో యిన్ పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి ఎన్ శ్రీనివాస్ శ్రీనివాస్ నాయక్ నాగార్జు నసాగర్ నియోజకవర్గ నాయకులు, మండ ల పార్టీ అధ్యక్షులు నాగయ్య, రవి నాయక్, సత్య పాల్, వెంకటేశ్వర్లు, ఎంపీపీజయమ్మ, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





# పాత జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్ ):** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏర్పాటు విషయమై జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి గురువారం జూబ్లీపురా లోని పాత జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయం నిర్మాణం ఎంతమేర ఉన్నది, భవనం పటిష్టతను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం పై అంతస్థులో నిర్వహించబడుచున్న లైబ్రరీని పరిశీలించి, ఎంత మంది లైబ్రరీకి వస్తున్నది, స్టడీ మెటీరియల్ ఇస్తున్నది, సౌకర్యాల గురించి అడిగారు. వచ్చే పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నట్లు నిరుద్యోగ యువత తెలిపారు. లైబ్రరీకి వచ్చే వారికి కావాల్సిన సదుపాయాల గురించి ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా డిపిఆర్వో ను ఆదేశించారు. కార్యాలయం ఆవరణలో గల యువజన సంక్షేమ అధికారి కార్యాలయ పాత భవనాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అదనపు పౌరసంబంధాల అధికారి వి. శ్రీనివాసరావు, ఎస్డీపివో నీలోహన, అధికారులు, తదితరులు ఉన్నారు.





# ప్రమాద బీమా కుటుంబానికి ధీమా




**- బాధిత కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు ను అందజేసిన వనపర్తి పోస్టల్ డివిజన్ అధికారి దోర్నాల సత్తయ్య.**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8(అక్షరం న్యూస్):** ప్రమాద బీమా కుటుంబానికి ధీమా భరోసా కల్గిస్తుందని వనపర్తి పోస్టల్ డివిజన్ అధికారి దోర్నాల సత్తయ్య అన్నారు మండల కేంద్రానికి చెందిన గుండూరు తిరుపతయ్య టాటా ఏఐజి ప్రమాద బీమా పాలసీ కేవలం 399 రూపాయల తో తీసుకుని ఇటీవల ప్రమాదవశత్తు మృతి చెందారు ఆయన తో పాటు 430రూపాయతో పిఎంజేజేబివై పాలసీ తీసుకున్న షాద్ పాషా కుమ్మరి వెంకటయ్య లు మృతి చెందారు వారి కుటుంబాలకు గురువారం తిరుపతయ్య కుటుంబా నికి పదిలక్షల చెక్కు కుమ్మరి వెంకటయ్య చాంద్ పాషా కుటుంబ సభ్యులకు చెరో రెండు లక్షల చొప్పున చెక్కు లను ఆయన అందజే శారు ఈసందర్భంగా మండల మహిళా సమాఖ్య భవనంలో ఏర్పా టుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలో ఉన్న వివిధ సేవల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. తపాలా శాఖ ప్రజలకు అందుబాటులో ఉంటూ పొదుపు పథకాలు , జీవిత బీమా పథకాల గురించి ప్రజలకు వివరించారు . మారుమూల ప్రాంతాల్లో సైతం ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ రకాల సేవలు అందిస్తున్న శాఖ తపాలా శాఖ అని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమం ఏపియం నిరంజన్ మాట్లాడుతూ తపాలా శాఖ సేవలు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని పిలుపునిచ్చారు నాగర్ కర్నూల్ జిల్లా తపాలా అధికారి జి నర్సింహ మాట్లాడుతూ ఎస్ బి . ఆర్ డి ఆర్ పిఎల్ఐ .పిఎల్ఐ. ఎస్ ఎస్ ఏ.ఖాతాల గూర్చి వివరించారు ఐపిపిబి సేవల గురించి మేనేజర్ శ్రీనాథ్.పి.యశ్వేశ్వీ ప్రసాద్ వివరించారు . ఈకార్యక్రమంలో ఎస్ పి ఎం నర్సింహ ఎం ఓ మహిమూద్ ఖాన్ జగన్ గౌడ్ తెల్కపల్లి ఉపతపాల కార్యాలయం పరిధిలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు జిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పరకాల నూతన సీఐగా అబ్బయ్య

**హనుమకొండ, పరకాల, ఫిబ్రవరి 08, అక్షరం న్యూస్:** పరకాల నూతన సిఐగా ముసుగు అబ్బయ్య గురువారం కాకతీయ యూనివర్సిటీ నుండి పరకాల స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఆయన మర్యాదపూర్వకంగా పరకాల ఏసీపి కిషన్ ను కలిశారు. అనంతరం స్టేషన్లో పదవి బాధ్యతలు చేపట్టడంతో పోలీస్ సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# చిన్న పిల్లలను ఎత్తుకెల్లుతున్నారన్న ప్రచారం నిజం కాదు

**- అలా ఎవరైనా కనపడితే లోకల్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వండి**

**- జిల్లా ఎస్పీ రితిరాజ్**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి08/అక్షరం న్యూస్:** మండల పరిధిలో వేరే రాష్ట్రాలకు చెందిన వారు జిల్లాలో తిరుగుతు పిల్లలను తీసుకెళుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం నిజం కాదు. తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేసే వారి పై పోలీస్ సోషల్ మీడియా విభాగం నిఘా. తమ ప్రాంతంలో వీటికి సంబందించి ఏదైనా సమచారం ఉంటె లోకల్ పోలీస్ వారికి లేదా డయల్ -100 కు సమచారం అందించండి జిల్లా ఎస్పీ శ్రీమతి రితిరాజ్ పేర్కొన్నారు. అనంతరం గత రెండు రోజుల నుండి జిల్లా లోని పలు వాట్సప్ గ్రూప్ లలో ప్రచారం అవుతున్న అంశం వేరే రాష్ట్రాలకు చెందిన వారు మన జిల్లా లోని గ్రామాలలో, పట్టణాల్లో తిరుగుతూ చిన్న పిల్లలను ఎత్తుకెల్లుతున్నారన్న పోటోలు,వీడియోస్ పోస్టు చేస్తున్న ప్రచారం నిజం కాదని జిల్లా ఎస్పీ శ్రీమతి రితిరాజ్ తెలియజేశారు. ఎక్కడో ఏ విషయం లో జరిగిన వీడియోస్,పోటో లను జిల్లా లోని పలు వాట్సప్ గ్రూప్ లలో పోస్ట్ చేస్తూ ప్రజలను



భయాందోళనకు గురి చేయద్దని,సోషల్ మీడియా పై పోలీస్ సోషల్ మీడియా విభాగం ప్రత్యేక నిఘా ఉంచిందన్న విషయాన్ని గమనించాలని అన్నారు.సోషల్ మీడియాలో వస్తున్న అంశం గురించి జిల్లా లో గ్యాంగ్ తిరుగుతున్నట్లు పోలీసులకు ఎలాంటి సమాచారం గాని, ఆధారాలు గానీ లేవు.రోజు వారిగా జిల్లా అంతటా నిరంతరం నిఘా ఉంచి గస్తీ నిర్వహిస్తున్నాము,పట్టణ ప్రాంతాల్లో బ్లూ కోల్ట్ వాహనాలు ఏర్పాటు చేసి నిఘా ఉంచడమైనది, జిల్లాలోని కి ప్రవేశించే అన్ని రహదారులలో, పట్టణాలలో సిసి కెమెరాలతో నిఘా ఉంచబడినది,రాత్రి సమయాలలో స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు పెట్రోలింగ్ వాహనాల తో పటిష్టమైన నిఘాలో ఉంచబడుతున్నవి. సోషల్ మీడియా లో వస్తున్న పుకార్లు నిజం కాదని వాటిని ఎవ్వరు నమ్మొద్దు,ఇలాంటివి ఏమైనా తమ గ్రామాలలో జరిగితే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ -100 కు కాల్ చేసి సమచారం అందిస్తే పోలీస్ వారు వాస్తవాలను విచారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాంటి వారు ఎవరు జిల్లాలో తిరగడం లేదు సోషల్ మీడియాలో తప్పుడు పుకార్లను పోస్ట్ చేసిన వారిపై కూడా పోలీస్ సోషల్ మీడియా విభాగం ద్వారా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# కేరళపై కేంద్ర ప్రభుత్వ దాడులను ఖండించండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య**

**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 8 అక్షరం న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వ అధికారాన్ని చలాయిస్తూ గవర్నర్ల పేరుతో రాష్ట్రాలపై దాడులు దౌర్జన్యాలకు రాష్ట్రాలు రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకున్నటువంటి నిర్ణయాలను గవర్నర్ల ద్వారా వ్యతిరేకించుకుంటూ తనకు గిట్టని అటువంటి రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను పాల్పడుతుందని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య అన్నారు, ఖానాపురం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అశోక్ నగర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను కేరళ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ ప్రజా సంక్షేమం కోసం కార్మికుల సంక్షేమం కోసం రైతులకు గిట్టుబాటు ధర కల్పించే అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని కేరళలోని వామపక్ష ప్రభుత్వం నిలదీస్తుంటే ఆ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నీచమైన కుటిల ప్రయత్నాలను ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు కేరళ రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ బిజెపి మూకలు సిపిఎం పార్టీ నాయకుల పై అనేక దాడులు దౌర్జన్యాలు చేస్తూ చాలామంది కార్యకర్తలను హత్య చేశారని ఆ రాష్ట్రంలో మతోన్మాదం పేరుతో గొడవలు సృష్టించే ప్రయత్నాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం తన అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం ప్రశ్నించే వాళ్ళ గొంతులను నొక్కే విధంగా ప్రయత్నిస్తుందని కేంద్ర ప్రభుత్వం ఈ దేశ సంపాదన ప్రైవేటుగ గుత్త సంస్థల చేతుల్లో ఈ దేశాన్ని తాకట్టు పెట్టిందని అలాంటి నిర్ణయాలను వ్యతిరేకించేవారు ఈ దేశంలో ఉండకూడదని ఒక కుటిల ప్రయత్నాలు బిజెపి ప్రారంభించిందని బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మతాన్ని మత విద్వేశాన్ని రెచ్చగొట్టడం కోసం దేశ ప్రజల మధ్య అనైక్యతను సృష్టించి



ప్రజల మధ్య ప్రజలకే గొడవలు సృష్టించే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా నిలబడే శక్తులు ఉండకూడదనే ప్రయత్నాన్ని బిజెపి గట్టిగా అమలు చేస్తుందని అందులో భాగంగానే దేశంలోని కొన్ని రాష్ట్రాలను టార్గెట్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తన దాడులను ఆ రాష్ట్రాలపై కొనసాగిస్తుందని ఆయన అన్నారు రాష్ట్రాల హక్కులను హరించే విధంగా దేశంలోని అన్ని పనుల విధానాన్ని జీఎస్టీ రూపంలో చట్టాన్ని తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వ ఖజానాను నింపుకొని ఆ డబ్బులను బడా పారిశ్రామికవేత్తల ఆస్తులను పెంచడం కోసం వారి అప్పులను లక్షల కోట్ల రూపాయలను మాకు చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేరళ రాష్ట్రమే కాక తమిళనాడు ఢిల్లీ కర్ణాటక తెలంగాణ ఇలాంటి రాష్ట్రాలపై కూడా గవర్నర్లతో దాడులు చేయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు గవర్నర్ల వ్యవస్థ పెద్ద అడ్డంకిగా మారిపోయిందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలను వ్యతిరేకిస్తూ దేశంలోని ప్రజానీకం బిజెపి పది సంవత్సరాల్లో చేస్తున్న అరాచకం మాతత్వ విధానాలతో ప్రజల మధ్య చీలికలు పెడుతున్న ఈ ప్రభుత్వానికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముంజాల సాయిలు గ్రామ కార్యదర్శి గాదరి మల్లయ్య సహయ కారదర్శి ముంజాల రమేష్ కార్యదర్శి బసనబోయిన సోమయ్య కొత్తపల్లి రాజేందర్ గంప సాంబయ్య వీరయ్య లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకానికి లబ్ధిదారుల క్షేత్ర తనిఖీలు

**- దరఖాస్తులను పరిశీలించిన డిపిఓ జగదీశ్వర్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):** మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 లకు గ్యాస్ సిలిండర్ పథకానికి లబ్దిదారుల క్షేత్ర తనిఖీలు చేపట్టినట్లు జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో గురువారం డి ఎల్ పి ఓ సుదర్శన్ తో కలిసి గ్యాస్ సిలిండర్ పథకం క్షేత్ర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం క్రింద రూ. 500 లకు గ్యాస్ సిలిండర్ అందించేందుకు లబ్ధిదారుల క్షేత్ర పరిశీలన చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రూ .500 గ్యాస్ సిలిండర్ పథకం కోసం ప్రత్యేకమైన యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ పథకం కొరకు మండల వ్యాప్తంగా సుమారు 11000 దరఖాస్తులు రాగా,5235 దరఖాస్తులు రేషన్ కార్డ్ డాటాబేస్ తో మ్యాపింగ్ అయివున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన 5765 దరఖాస్తులపై క్షేత్ర తనిఖీలు చేయాలన్నారు. దరఖాస్తుల్లో గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుని నెంబరు పొందుపర్చని చోట వివరాలు సేకరించాలన్నారు. కుటుంబం యూనిట్ దరఖాస్తుల పరిశీలన చేయాలన్నారు. మండలంలో ముగ్గురు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నట్లు, ప్రతి వినియోగదారుడు గ్యాస్ కనెక్షన్ ను ఆధార్ తో లింక్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబానికి అట్టి విషయం నమోదు చేయాలన్నారు. లబ్ధిదారుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందులో ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ ఉన్నారు.



**పకడ్బందీగా సానిటేషన్ స్పెషల్ డ్రైవ్...**

ఈ నెల ఫిబ్రవరి 7 నుండి 15 వరకు పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు డిపిఓ జగదీశ్వర్ తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రహదారుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం పై స్పెషల్ ఫోకస్, పబ్లిక్ ప్రదేశాల్లో చెత్త, చెదారం లేకుండా శుభ్రం చేయనున్నట్లు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ చివరి రోజు జిల్లా స్థాయిలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం చేసి గౌరవించనున్నట్లు తెలిపారు.

# యువత దేశసేవలో భాగస్వాములు కావాలి

**- దేశసేవ దైవసేవతో సమానం**
**- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్.**

**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 8 అక్షరం న్యూస్:** సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో యువత దేశసేవలో భాగస్వాములు కావాలని దేశసేవ దైవసేవతో సమానమని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ యువతకు పిలుపునిచ్చారు. నేడు నర్సంపేట పట్టణంలో ఎదల్లపల్లి గ్రామానికి చెందిన చలమల్ల రాజారెడ్డి ఆర్మీలో 21 సంవత్సరాలుగా దేశ సేవకై విధులు నిర్వహించి ఎన్ బి సాబ్ గా పదవీ విరమణ పొందిన అనంతరం నేడు నర్సంపేట పట్టణంలో రిటైర్డ్ ఆర్మీ రాజారెడ్డికి నర్సంపేట పట్టణ యువత ఘనంగా స్వాగతం పలికిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద శాలువాతో సన్మానించి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ నేటి యువత దేశ రక్షణకు సేవలు అందించడంలో పోటీపడాలని దేశస్ఫూర్తిని విస్మరించి తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాలే యువతకు ధ్యేయం కాకూడదని, ఆర్మీలో సేవలు అందిస్తున్న మన జవాన్లకు సెల్యూట్ వారి స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలని దేశ రక్షణలో




వారి సేవలకు విలువ కట్టలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్, నాంపల్లి వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్, బాలు కోమండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# సుబ్బారావు లాంటి వ్యక్తులు సమాజంలో చాలా అరుదు..

**- ఆయన ఎంతో గొప్ప వ్యక్తి..**
**- బతికినంత కాలం విలువలతో జీవించారు..**
**- ఆయన నిర్దేశకత్వంలో ఎంతో మంది పీహెచ్ డి చేశారు...**
**- వారి పవిత్రాత్మకు శాంతి కలగాలి..**
**- తొట్టెంపూడి వెంకట సుబ్బారావు సంస్మరణ సభలో ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళి..**

**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్):** పుట్టిన వారు గిట్టక తప్పదు కానీ తన మామ తొట్టెంపూడి వెంకట సుబ్బారావు బతికినంత కాలం ఎంతో విలువలతో జీవించిన గొప్ప వ్యక్తి అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కొనియాడారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సుబ్బారావు సంస్మరణ సభ గురువారం హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని ఓ హెూటల్ కాన్ఫరెన్స్ హాలులో జరగగా ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని, సుబ్బారావు చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుబ్బారావు అందించిన సేవలను, ఆయన గొప్ప వ్యక్తిత్వాన్ని వివరించారు. నా మామ అని కాదు గానీ సుబ్బారావు



చాలా గొప్ప వ్యక్తి.. బతికినంత కాలం విలువలతోనే జీవించారు.. ఇటువంటి వ్యక్తులు ప్రస్తుత సమాజంలో చాలా అరుదుగా





కనిపిస్తారని నామ నాగేశ్వరరావు చెప్పారు. తన జీవితంలో ఎంతో మందిని చూశాను.. కానీ సుబ్బారావు లాంటి వ్యక్తిత్వం.. మనస్తత్వం ఉన్న వారిని చూడడం చాలా ఆరుదుగానే భావిస్తున్నానని అన్నారు. ఏమీ ఆశించే మనిషికాదు.. లండన్ లో చదువుకుని ఇక్కడి కి వచ్చి ప్రొఫెసర్ అయిన తర్వాత ఆయన ఎంతో మంది పీ హెచ్ డీ విద్యార్థులను తయారు చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు వారంతా సుబ్బారావు లేరని తెలిసి ఎంతో బాధ పడుతున్నారని అన్నారు. తమది పెద్ద కుటుంబమని, ఆయన దగ్గరుండి ఎంతో ప్రేమతో అందర్నీ చూసుకునే వారని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చికిత్స సందర్భంలో మధ్యలో రికవరీ అయి వస్తారని అనుకున్నానని, కానీ ఈరోజు మన మధ్యలో లేరని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థి%శీ%చారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకేయ, అధికార, అనధికార ప్రముఖులు తో పాటు నల్లమల వెంకటేశ్వరరావు , తాళ్లూరి జీవన్, కోనేరు చిన్ని , కనకమేడల సత్యనారాయణ , బాణాల వెంకటేశ్వరరావు ,చిత్తారు సింహాద్రి యాదవ్ , మోరంపూడి ప్రసాద్ , వాకదాని కోటేశ్వరరావు , చీకటి రాంబాబు , రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొని, సుబ్బారావు మృతికి సంతాపం తెలిపి, నివాలర్పించారు.

## సాగర్ జలాలతో చెరువులు కుంటలు నింపాలి..

**- ఆరుతడి పంటలకు సాగునీరు అందించాలి..**
**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**




**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 8 (అక్షరంన్యూస్):** వైరా:- ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలకు సాగునీరు అందించాలి అని చెరువులు కుంటలు నింపాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ పాలేరు పాత కాల్వ క్రింద 7 వేల ఎకరాల్లో వరి పంట తోపాటు జిల్లా లో సాగర్ ఆయకట్టు పరిధిలో మొక్కజొన్న మిర్చి, చెరకు పంటలకు సాగునీరు అందించాలి అని కోరారు, కొన్ని మండలాల్లో వాగులు, వంకలు చెక్ డ్యాం,ఏరు లలో కూడా నీరు లేక పశువులు కూడా నీరు అందుబాటులో లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సాగర్ జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో తోట నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, కిలారు శ్రీనివాసరావు, మేడా శరబంధి, తూము సుధాకర్, సామినేని బాబు,అనుమోలు రామారావు, బాజ్జోజ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు నియమ నిభందనలు పాటించాలి

**-ఏడూళ్ళ బయ్యారం సి.ఐ శివప్రసాద్**




**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, ఫిబ్రవరి08(అక్షరంన్యూస్ ):** రవాణా నియమ నిభందనలు పాటించాలని ఏడూళ్ళ బయ్యారం సి.ఐ శివప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని తోగ్గూడెం గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా,,,వాహనా దారులకు ట్రాఫిక్ నిభందనలు పై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,,, ప్రతి వాహన దారుడు వాహనాలు నడిపేట్టప్పుడూ జాగ్రత్తలు పాటించాలని, సూచించారు. ద్వి చక్ర వాహన దారుడు హెల్మంట్ తప్పని సరిగా ధరించాలని తెలిపారు. హెల్మంట్ వాడటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగనప్పుడూ తలకు గాయాలు కాకుండా రక్షణ గా ఉంటుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. మీరు వాహనాల పై బయటకు వచ్చినప్పుడు,కుటుంబ సభ్యులు ఎదురు చూస్తారని ,క్షేమంగా ఇంటికి చేరాలంటే వాహనాలు జాగ్రత్తగా నడపాలని సూచించారు.

**- శభాష్ డాక్టరు....**

తోగ్గూడెం ఎంపిటిసి చింతపంటి సత్యంను ఏడూళ్ళ బయ్యారం సి.ఐ శివ ప్రసాద్ అభినందించారు. తోగ్గూడెం గ్రామంలో మూల మలుపులు ఉండడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,ప్రమాదాలు జరగకుండా మూల మలుపుల వద్ద ఎంపిటిసి చింతపంటి సత్యం ,వేగంను నియంత్రించేందకు స్టాప్ డ్రములను ఏర్పాటు చేయడం ఎంతో హర్షనీయమని అన్నారు. తెలంగాణ మహకుంభ మేళ అయన,ములుగు జిల్లా ,మేడారం సమ్మక్క,సారక్క జాతరకు ఎన్నో వాహనాలు పినపాక నుండి వెళ్తున్నాయని ,వాహనాలు వేగంను నియంత్రించేందకు స్టాప్ డ్రమ్ములు పెట్టడం వల్ల వాహనాలు నెమ్మదిగా వెళ్తాయని తెలిపారు.

## మాజీ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఆశయాల సాధనకు కృషి చేయాలి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్:** భారతరత్న మాజీ రాష్ట్ర పతి డాక్టర్ జాకీర్ హుస్సేన్128 వ జయం తి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ నా యకులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కా ర్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ స్వాతంత్ర ఉ ద్యమంలో పాల్గొని ఉన్నత పదవుల్లో దేశా నికి అనేక రకాల సేవలను అందించారని ఆయన ఆశయాల సాధనకు అందరూ క లిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు ఎం తోకాలం అనేక రాష్ట్రాలకు గవర్నర్ గా త న సేవలనుఅందించి ఉపరాష్ట్రపతి రాష్ట్ర పతి లాంటి ఉన్నత పదవులను అధిష్టించి దేశానికి తన సేవలను అందించారని అ న్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మై నారిటీ నాయకుడు మాజీ జెడ్పిటిసి షేక్ గ యాజుద్దీన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముహమ్మద్ అజహర్ ఖాద్రి మాజీ ఎంపీ టీసీ షేక్ శకావత్ అలీ సయ్యద్ గోఫ్ఫార్ పాష బిట్ల సురేందర్ ఇంతియాజ్ ప్రకాష్ ల క్ష్మీనారాయణ వెంకన్న వసీం తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పా ల్గొన్నారు?.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్:** రాష్ట్రస్థాయి ఖోఖో పోటీ లకు గండిమాసానిపేట జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల విద్యార్థిని ఎ సరోజ ఎం పికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు అ తీకుల్ల తెలిపారు యాదాద్రి భువనగిరిజిల్లా బోనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరగబోయే 56వ సీనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొంటుందని పేర్కొన్నారు అనంతరం పాఠశాలలో నిర్వహించినస మావేశంలో పాఠశాలప్రధానోపాధ్యాయు డు ఎల్ రాజులు విద్యార్థి సరోజను అభి నందించారు



## బాదిత కుటుంబాలను పరామర్శించిన జగదీశ్ రెడ్డి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/ (అక్షరం న్యూస్) ఫిబ్రవరి 8 :** మండలంలోనిఇబ్రహీంపూర్ గ్రామంలోచింత బిక్షపతి అనారోగ్య%శీ% తో మృతి చెందగా మాజీ జెడ్పిటిసి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ లింగాల జగదీష్ చందర్ అతని మృతదేహనికి పై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంఅందజేశారు, అదేవిధంగా గత కొద్దిరోజుల క్రితం గుండె పోటుతో మరణించిన దొరగోళ్ళ పాపయ్య, కుటుంబాన్ని ప రమర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు పరామర్శించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షులు పోకల శ్రీనివాస్,మాజీ వార్డు మెంబర్ చింత నరేష్, మహమ్మదు గౌస్ మియా, నరేష్, సత్తయ్య ఐలయ్య సంపత్ మహేష్. హరీష్ పోశెట్టి తదితరులు ఉన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాల ప్రాక్టికల్ సెంటర్ ను సందర్శించిన డీఐఈవో రవిబాబు..



**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):** సైన్స్ ప్రాక్టికల్ పరీక్షల తనిఖీలలో భాగంగా స్థానిక వైరాలోని క్రాంతి జూనియర్ కళాశాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా డీఐఈవోరవి బాబు సందర్శించారు. ఈ సందర్భంగా రవిబాబు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు విభిన్నమైన చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,స్పష్టమైన ప్రణాళిక ద్వారా ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ సబ్జెక్టుకు రూపొందించిన ప్రాక్టికల్స్ రికార్డు అదేవిధంగా ఫిబ్రవరి 19న ఎన్విరాన్మెంటల్ పరీక్షకు సంబంధించి 60 మార్కులకు థియరీ రికార్డుకు 40 మార్కులు కేటాయించారని ఈ విషయాల మీద స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. అదేవిధంగా అధ్యాపకులకు పరీక్షల నిర్వహణ మీద పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డిపార్టుమెంటల్ ఆఫీసర్ జోజి రెడ్డి,హెచ్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు లింగారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మోడల్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం ఎండి జావేద్




**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 08(అక్షరం న్యూస్ ):** ఓదెల మోడల్ స్కూల్లో ఆరో తరగతి నుండి 7 తరగతి మరియు పదవ తరగతి వరకు సీట్లు మిగిలి ఉన్నాయని ఆసక్తి గలవారు అప్లై చేసుకోవాలని గురువారం మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ఎండి జావేద్ విలేకరులతో మాట్లాడుతూ అడ్మిషన్లు ప్రారంభమైనయని ఆసక్తిగలవాళ్ళు ఆన్లైన్లో 12 01.24 నుండి 22.02.24 వరకు అప్లై చేసుకోవాలని ఈ నేపథ్యంలో 01.04.24 హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని అదేవిధంగా పరీక్ష తేదీ 07.04.24 ఆదివారం నిర్వహిస్తామని అన్నారు మా స్కూలు విశిష్టత ఇంగ్లీష్ మీడియం ఉచిత విద్యాభ్యాసన 6 నుండి డిజిటల్ స్మార్ట్ క్లాసులలో ప్యాలెస్ బోర్డు పై శిక్షణ పూర్తి సాయి అర్హత కలిగిన మరియు అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు పోస్ట్ గ్రాడ్యుయేట్స్ మరియు శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్స్ చేసిన ఉపాధ్యాయులు చక్కటి అమార్చబడిన భవనం ప్లేగ్రౌండ్స్ కిచెన్ గార్డెన్ 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు బాలికలకు ఉచిత హాస్టల్ సౌకర్యం ఎంపీసీ అండ్ బైపిసి విద్యార్థుల కోసం ఉచిత ఎంసెట్ కోచింగ్ ఉచిత టెస్ట్ బుక్స్ ఉచిత యూనిఫామ్ ఆరవ తరగతి నుండి ఇంటర్ విద్యార్థులకు పాఠశాల పిల్లలందరికీ హైజెనిక్ మిడ్ డే మిల్స్ సౌకర్యం అదేవిధంగా కంప్యూటర్ విద్య స్కూల్ విద్యార్థుల భద్రతకు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సమాచార సాంకేతిక అందం ఆరోగ్యం పై నోటిఫికేషన్స్ సీసీ కెమెరాలు నిఘా మంచి లైబ్రరీ ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్షిప్ సౌకర్యం కలదు అని ప్రిన్సిపల్ ఎండి జావేద్ తెలియజేశారు మైన డౌట్స్ ఉంటే 7702786488 కాల్ చేయాలని తెలియజేశారు

## బెస్ట్ అవైలబుల్ పాఠశాల పథకానికి దరఖాస్తులు స్వీకరణ

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి ఉపసంచాలకులు రవీందర్రెడ్డి**

**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి8,(అక్షరం న్యూస్) :** 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ పాఠశాల సౌకర్యాల పథకం క్రింద ఎంపిక చేసేందుకు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు(ఆంగ్ల మాధ్యమం)నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్రెడ్డి తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల విద్యార్థినీ,విద్యార్థులకు ఉన్నతమైన ప్రాథమిక విద్యను ఆంగ్ల మాధ్యమంలో అందించేందుకు ఆసక్తి కలిగి ఉన్న విద్యాసంస్థలు,హాస్టల్ వసతి,మౌళిక వసతులు కలిగి ఉండాలని,గడిచిన 5 సంవత్సరాలలో 10వ తరగతిలో 90 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండి,50 శాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.కాగా 1వ తరగతి నాన్ రెసిడెన్షినల్ (డే స్కాలర్)విద్యార్థులకు 28 వేల రూపాయలు,5వ తరగతి రెసిడెన్షియల్ (వసతిగృహం)విద్యార్థులకు 42 వేల రూపాయలు అందించడం జరుగుతుందని,ఫిబ్రవరి 15వ తేదీలోపు దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ,ఉపసంచాలకుల కార్యాలయంలో అందజేయాలని,మరిన్ని వివరాలకు కార్యాలయ పని చేయు వేళలలో సంప్రదించాలని తెలిపారు.దాంతో ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఆ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మరణించినా మరో ఇద్దరికి చూపు

**-నేత్రదానం చేసిన మహిళ**

**-అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్:** మరణించినా ఆమె చూపు మాత్రం సజీవంగానే ఉంది. నేత్రదానంతో మరో ఇద్దరి దేహంలో ఆమె నేత్రాలు సజీవంగా ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. గోదావరిఖని మెదరిబస్తీకి చెందిన పిట్టల శంకరమ్మ(64) మహిళ గురువారం గుండెపోటుతో మృతి చెందింది.ఆమె మరణించిన విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులు,మరో ఇద్దరు అంధులకు కంటి చూపును ప్రసాదించడానికి శంకరమ్మ నేత్రాలను దానం చేవడానికి ముందుకు వచ్చారు.సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకరమ్మ నేత్రాలను స్థానిక జీజీహెచ్ ఆస్పత్రిలోని ఎల్వీ ప్రసాద్ టెక్నీషియన్ ద్వారా సేకరించి హైదరాబాద్ తరలించారు. శంకరమ్మ అకాల మరణం పట్ల సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమ్మ నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చిన నేత్రదాత కుమారుడు పిట్టల సదానందం,కోడలు జ్యోతి,కూతుళ్లు,అల్లుళ్లు లక్ష్మీ-శ్రీనివాస్,శారదా-రెడ్డి భాస్కర్ తోపాటు బంధువులు ములుమూరి శంకరయ్య, పిల్లి కనకయ్య, రెడ్డి శ్యాం ప్రసాద్ లను సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, గోదావరిఖని అధ్యక్ష, కార్యదర్శులు అన్నపూర్ణ, చంద్రశేఖర్, ప్రతినిధులు చంద్రమౌళి, జ్యోతి, శశికళ, వాసు, రాములు, కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శంకర్ తదితరులు అభినందించారు.

## డోర్ టు డోర్ సర్వేకు రెడీ

**- రూ.500 గ్యాస్ స్కీమ్ కోసం వెరిఫికేషన్**

**- త్వరలోనే సిబ్బంది ఫీల్డ్లోకి..**




**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 08(అక్షరం న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో అభయహస్తం పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకోసం పాటించాల్సిన విధి విధానాల రూపకల్ప నపై పౌరసరఫరాల శాఖ కసరత్తు ప్రారం భించింది. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన అభయ హస్తం దరఖాస్తుల్లోని వివరాల ఆధారంగా గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సర్వే మొదలుపెట్టేలా షెడ్యూలు ఖరారైంది. క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లే బృందంలో ఒక బిల్ కలెక్టర్, అంగన్వాడీ వర్కర్, రిసోర్స్ పర్సన్, వార్డ్ ఆఫీసర్ స్థాయి ప్రభుత్వ సిబ్బంది ఉంటారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ విభాగం మొబైల్ యాప్ను రూపొందించింది. ఫీల్డ్ వెరిఫికేషన్కు వెళ్లినప్పుడు అభయహస్తం దరఖాస్తుల్లో ఇచ్చిన వివరాలకు సరిచూ స్తారు. వివరాలను ఫిజికల్గా ప్రజల నుంచి సేకరించి క్రాస్ చెక్ చేస్తారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి8, (అక్షరం న్యూస్):**వేసవికాలం సమీపిస్తున్నందున జిల్లాలోని సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో త్రాగునీటికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యచరణ రూపొందించుకొని మంచినీరు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)బి.రాహుల్తో కలిసి జిల్లాలోని 7 మున్సిపల్ కమీషనర్లు,ఇంజనీరింగ్ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో ఇంజనీరింగ్,మున్సిపల్ కమీషనర్లు కార్యచరణ ప్రకారం ప్రణాళికబద్ధంగా త్రాగునీటిని సరఫరా చేయాలన్నారు.ఆ మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్య నిర్వహణతో పాటు ఆస్తి పన్ను,ఇతర పన్నులు 100 శాతం వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మంచిర్యాల,క్యాతనపల్లి,మందమర్రి,బెల్లంపల్లి,లక్షెట్టిపేట,నస్పూర్,చెన్నూర్ మున్సిపల్ కమీషనర్లతో ఆయా మున్సిపాలిటీల వారిగా నీటి ఎద్దడి,లీకేజీలు,పైప్లైన్లు,ఓవర్హెడ్ ట్యాంకులు,విద్యుత్ సరఫరా తదితర అంశాలపై సమీక్షతో పాటు పలు సూచనలు,సలహాలు చేశారు.దాంతో ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కారం దిశగా ఉన్నతాధికారులకు వెంటనే సమాచారం అందించడంతో పాటు సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని గుర్తు చేశారు.ఆ మున్సిపల్ పరిధిలో వివిధ పథకాల కొరకు,సమస్యల పరిష్కారం కొరకు అందిన దరఖాస్తులలో గ్యాస్ కనెక్షన్ల కొరకు ఈ నెల 9,10 తేదీలలో పూర్తి చేసేందుకు తగు ప్రణాళికలు రూపొందించుకోవాలని,రిజిస్టర్లో పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని,క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి వివరాలు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.అయితే ప్రతి మున్సిపాలిటీలో అధికారులు,మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో సమస్యలను గుర్తించాలని,వేసవిలో త్రాగునీటి కొరత సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.వచ్చే వారంలో మరొకసారి సమావేశం ఉంటుందని,ఆయా మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు,సమస్యలు,పురోగతి చర్యలపై పూర్తి నివేదికతో హాజరు కావాలని తెలిపారు.ఆ సమావేశంలో మున్సిపల్ కమీషనర్లు,ఇంజనీరింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఉపయోగపడేందుకే కుట్టు మిషన్లు పంపిణీ...

**- పర్వల్ డీఎన్ఏ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసరావు**




**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్):**సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సంపాదించడానికి కావలసిన సామాగ్రి, మార్గాలను సమకూర్చినట్లయితే వారు ఆర్థికంగా ఎదుగుతారని అటువంటి వారికి సహాయం చేయాలని ఉద్దేశంతో పర్వల్ డీఎన్ఏ సొసైటీ స్థాపించడం జరిగిందని పర్వుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో వివిధ రకాలైన సేవా కార్యక్రమాలు చేయడానికి సంస్థ ముందుకు వస్తుందని విద్యార్థుల భవిష్యత్తును తీర్చే విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందన్నారు. సుమారుగా లక్ష విలువచేసే 15 కుట్టుమిషన్లు ఆయన అందజేసినారు. సొసైటీ చేసేటువంటి సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తు మాకు సహకరిస్తున్నారని ఆయనను అభినందించినారు. రాబోయే రోజుల్లో వారితో కలిసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వుల్ డిఎన్ఏ సొసైటీ ఉపాధ్యక్షులు చోడవరపు బద్రీనాథ్, చిత్తలూరి అఖిల్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మాదినేని సునీత, తాడికొండ రాము, కట్ల సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూర్తి, మిట్టపల్లి భాస్కర్, రాయల శ్రీనివాసరావు, సుధాకర్, వైరా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

# తపాలా శాఖలో జీవిత బీమా ప్రజలకు ధీమా

**- తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభాలు**

**- అత్తేలిలో మృతి చెందిన భీమా తీసుకున్న మహిళ పద్మ**

**- నామినీ కి లక్ష రూపాయల చెక్కు అందజేసిన ఎస్ ఎస్ పి సుబ్రహ్మణ్యం, వికారాబాద్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ.**




**వికారాబాద్, ఫిబ్రవరి 08, (అక్షరం న్యూస్ ):** తపాలా శాఖలో జీవిత బీమా పాలసీలు అందుబాటులో ఉన్నాయని వికారాబాద్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ అన్నారు. గురువారం వికారాబాద్ హెడ్ పోస్టల్ కార్యాలయంలో తపాలా బీమా పాలసీల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్ ఎస్ పి సుబ్రహ్మణ్యం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణప్రాంత ప్రజల కోసం తపాల శాఖ ఎన్నో పథకాలు అందుబాటులోకి తెచ్చిందని,ముఖ్యంగా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అనే జీవిత బీమా పాలసీలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిదంగాతపాలా శాఖ ఆధ్వర్యంలో చేపట్టే తపాలా బీమా ప్రజలకు ఎంతో ధీమాగా ఉంటుందని తక్కువ ప్రీమియంతో ఎన్నో లాభాలు ఉన్నాయని, గ్రామీణ ప్రాంత ప్రజలు, దినసరి కూలిలు ప్రభుత్వ ఉద్యోగులు, యువకులు,మహిళలు తపాలా జీవిత బీమా తీసుకుంటే ఎన్నో లాభాలు ఉంటాయని తెలిపారు. బీమా పాలసీలు తీసుకోవాలని, కుటుంబ సభ్యులకు ధీమాగా ఉంచాలని అన్నారు.గత కొన్ని రోజుల క్రితం వికారాబాద్ మండల పరిధిలోని అత్వెల్లి గ్రామం కు చెందిన పద్మ అనే మహిళ స్థానిక తపాలా కార్యాలయం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చంద్రశేఖర్ వద్ద లక్ష రూపాయల జీవిత బీమా పాలసీ పెన్షన్ డబ్బులో కొద్దిగా ప్రీమియం కట్టి తీసుకుని, ఇటీవల ఆమె పాము కాటు గురై మృతి చెందడంతో నామిని అయిన ఆమె కుమారుడు సతీష్ కు ఈరోజు ఎస్ ఎస్ పి సుబ్రహ్మణ్యం,వికారాబాద్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అదేవిధంగా ఈరోజు ప్రధాన తపాలా కార్యాలయంలో నిర్వహించిన తపాల బీమా అవగాహన కార్యక్రమంలో ఎక్కువ పాలసీ ప్రీమియం కట్టిన గ్రామీణ తపాలా ఉద్యోగులను ఎస్ఎస్పి సుబ్రహ్మణ్యం అభినందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి బీమా గురించి అవగాహన కల్పించి వారికి బ్రాంచి పోస్టుమాస్టర్లు సహకరించాలని,అనంతగిరిపల్లి బ్రాంచ్ పోస్టుమాస్టర్ ప్రభు వెంకట్ రెడ్డి అత్యధిక పాలసీ ప్రీమియం కట్టించిదున ఆయనను ప్రత్యేకంగా ఎస్ఎస్పి సుబ్రహ్మణ్యం, ఐపిఓ బాలకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలోఎంవోలు రఘు, బీరయ్య స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

# ఓసిపి-3 బ్లాస్టింగ్లు దుమ్ము,ధూళితో ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని డిజిఎంఎస్కు ఫిర్యాదు చేసిన మద్దెల దినేష్



**- స్పందించిన డిజీఎంఎస్ అధికారి విచారణ చేపట్టారు.**

**- బ్లాస్టింగ్ల పై తీవ్ర అగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 8/అక్షరం న్యూస్:** గోదావరిఖనిలో ఆర్జీ 2 పరిధిలోకి ఓపెన్ కాస్ట్-3 బ్లాస్టింగ్ లతో చుట్టు ప్రక్కన ఉన్న ప్రజల ఇండ్లు భారీ పగుళ్లు ఏర్పడుతున్నాయని దుమ్ము ధూళితో ప్రజలు రోగాల బారిన పడుతున్నరని డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ డిజీఎంఎస్ అధికారులకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఫిర్యాదు చేయడం తో స్పందించిన డిజిఎంఎస్ డిప్యూటీ డైరెక్టర్ వెంకన్న గురువారం గోదావరిఖని కి రావడం జరిగింది అన్నారు.దానికి అనుబంధంగా ఉన్న ఆర్వీఆర్ అనే ప్రైవేట్ సంస్థ ఇష్టానుసారంగ భారీ వాహనాలతో దుమ్ము ధూళి లేపుతూ ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినే విధంగా ప్రయిత్నాలు చేస్తుందని ఆర్ వి ఆర్ సంస్థ ఒక నియంత సంస్థ అని స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లో నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు.త్వరలో ఓసిపి-3 ప్రాజెక్ట్, అర్వీఆర్ సంస్థ పై గౌరవ హైకోర్టును ఆశ్రయిస్తామని మద్దెల దినేష్ పేర్కొన్నారు.అనంతరం డిజిఎంఎస్ అధికారి వెంకన్న తో బ్లాస్టింగ్ సమయంలో మద్దెల దినేష్, పెద్దేల్లి ప్రకాష్,రెనికుంట్ల నరేంద్ర, షణిగరపు చంద్రశేఖర్, తిరుమల,కరిం,గణేష్,శ్రీనివాస్, తోపాటు కలిసి స్థానిక 7బి కాలిని పరిసర ప్రాంతాలలో బ్లాస్టింగ్ల సమయం కొరకు 3 గంటల 15 నిమిషాలకు బ్లాస్టింగ్ మోతాదు పరికారలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కేవలం ఈ రోజు డిజిఎంఎస్ విచారణ వస్తున్నారని అసలు బ్లస్తింగ్లు చేస్తున్నారా లేదా అన్నట్లు ఇరోజు చేశారని విమర్శించారు.ప్రజలు కూడా పెద్ద ఏత్తున్న ప్రాజెక్ట్ ఆఫీసర్,అధికారుల ముందు అసహనం వ్యక్తం చేశారు.ఓసిపి-3 వల్ల ఇండ్లు నేలమట్టం అవుతున్నాయని రేకులు గోడలు పగులుతున్నయాని బ్లాస్టింగ్ ల వల్ల రసాయనాలతో కుడిన దురువాసన కూడా వస్తుందని వాపోయారు. ఓపెన్ కాస్ట్ 3 బ్లాస్టింగ్లతో దుమ్ము ధూళి తో ప్రజలు నాన రకాలుగా ఇబ్బందులు పడి రోగాలు వస్తున్నాయని మండిపడ్డారు.బ్లాస్టింగ్ లు ఇలానే జరిపేతే ఆర్ వి ఆర్ సంస్థ నిరుద్యోగులను విస్మరిస్తే త్వరలో హైకోర్టును ఆశ్రయిస్తామని మద్దెల దినేష్ హెచ్చరించారు.

